**పోసానిపై వైసీపీ హయాంలోనే ఫిర్యాదు చేశాం**

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ జోగిమణి ఫిర్యాదు మేరకు పోసానిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జోగిమణి మాట్లాడుతూ... తమ నాయకుడు పవన్ కుటుంబ సభ్యుల గురించి పోసాని అనుచితంగా మాట్లాడుతుంటే... తాము కూడా అలాగే మాట్లాడాలనుకున్నామని,


# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శుక్రవారం | 28-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 15 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లకుండా హరీశ్ రావును అడ్డుకున్న పోలీసులు

- సహాయక కార్యక్రమాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం
- చెక్ పోస్టు వద్ద అడ్డుకున్న పోలీసులు
- పోలీసుల తీరును నిరసిస్తూ బైఠాయించిన హరీశ్ రావు

10



## పాకిస్థాన్ కు అంత సీన్ లేదు..

### ఐరాసా భేటీలో తేల్చిచెప్పిన భారత్

- కశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని పాక్ ప్రతినిధి వ్యాఖ్య
- ప్రజాస్వామ్యం విషయంలో ఇతరులకు చెప్పే స్థాయి పాక్ కు లేదన్న భారత రాయబారి
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ ఉపన్యాసాలు ఇస్తోందని పాక్ పై ఫైర్

10




## బాధ్యత ఉంటే రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారు



- ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ
- ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్
- 'సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు' అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహారం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

10

హైదరాబాద్,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయి ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించి ఉండేవారని, కానీ ఆయన మాత్రం ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రమాదాన్ని పక్కన పెట్టి చక్కర్లు కొట్టే రేవంత్‌రెడ్డికి పాలన అంటే ఏమిటో తెలుసా? అని మండిపడ్డారు. 'సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు' అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం గత ప్రభుత్వ వైఫల్యమే

- గత ప్రభుత్వం నీటి తొలగింపు పనులు చేపట్టి ఉంటే ప్రమాదం జరగకపోయేదన్న మంత్రి
- రెండు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని వెల్లడి
- హరీశ్ రావు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకాల పనులు చేపడతాం
- గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలు తీసుకునే ప్రాజెక్టును పక్కన పెట్టారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమేనని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం సొరంగంలో నీటి తొలగింపు పనులు చేపట్టి ఉంటే ఇప్పుడు ఈ ప్రమాదం జరిగేది కాదని ఆయన అన్నారు. ఎస్-ఎల్‌బీసీ వద్ద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయన, రెండు రోజుల్లో సహాయక చర్యలను పూర్తి చేస్తామని తెలిపారు.రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకాల పనులు చేపడతామని వెల్లడించారు. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలు తీసుకునే ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఈ టన్నెల్‌ను పూర్తి చేసి ఉంటే 4.50 లక్షల ఎకరాలకు నీళ్లు అందేవని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్టులన్నీ వాళ్ల జేబులను నింపుకోవడానికేనని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును కడితే అది మూడేళ్లకే కూలిపోయిందని అన్నారు.గతంలో శ్రీశైలం పవర్ ప్లాంటులో అగ్ని ప్రమాదం జరిగి ఆరుగురు ఉద్యోగులు మృత్యువాత పడితే కేసీఆర్ వెళ్లి చూడలేదని విమర్శించారు. పాలమూరు పంప్‌హౌస్‌లో ప్రమాదం జరిగినప్పుడు కూడా ఆరుగురు చనిపోయారని, అప్పుడూ స్పందించలేదని అన్నారు.



## ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలి..

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని కిషన్ రెడ్డి సవాల్
- రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నారంటూ రేవంత్ రెడ్డి నిన్న ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు రేవంత్ రెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

- ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నేడు ఎన్నికలు
- ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన చంద్రబాబు, లోకేశ్
- ఈ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలోకి మొత్తం 25 మంది అభ్యర్థులు



అమరావతి,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి ఈరోజు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ తమ ఓటు వేశారు. ఇక ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే, వీరిలో కేఎస్ లక్ష్మణరావు (పీడీఎఫ్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (కూటమి) మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## ముగిసిన మహా కుంభమేళా...

### త్రివేణి సంగమం వద్ద 66.21 కోట్ల భక్తులు పుణ్యస్నానం

### రూ. 3 లక్షల కోట్లకు పైగా బిజినెస్..

- జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళా
- మహా శివరాత్రి సందర్భంగా నిన్నటితో ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమం
- ముందు సుమారు 40 కోట్ల మంది భక్తులు..
- దాదాపు రూ. 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు
- దేశ విదేశాల నుంచి కుంభమేళాకు అపూర్వమైన స్పందన

10



యూపీ, ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా మహా శివరాత్రి సందర్భంగా నిన్నటితో ముగిసింది. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో 66 కోట్లకు పైగా మంది భక్తులు పుణ్యస్నానం ఆచరించినట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద 66.21 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానంలో పాల్గొన్నారని తెలిపారు.

## విశాఖ గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కేరీర్ ఫెయిర్...

- నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహణ
- 10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు
- కేరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్



అమరావతి,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు.

## బీజేపీతో సన్నిహితంగా ఉన్నానంటూ తప్పుడు ప్రచారం

- పుట్టుకతోనే తాను కాంగ్రెస్ వాదినన్న డీకే శివకుమార్
- అమిత్ షాతో భేటీ కాలేదని వెల్లడి
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన



కర్ణాటకఫిబ్రవరి27,(నిజం చెపుతాం) తాను బీజేపీతో సన్నిహితంగా ఉన్నానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక కాంగ్రెస్ సీనియర్ నేత, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మండిపడ్డారు. మహా శివరాత్రి సందర్భంగా కోయంబత్తూరులో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ సీనియర్ నేత, హోంశాఖ మంత్రి అమిత్ షా, డీకే శివకుమార్ ఒకే వేదికను పంచుకున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షాతో డీకే శివకుమార్ భేటీ అయ్యారని, బీజేపీకి ఆయన దగ్గరవుతున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై డీకే శివకుమార్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. అవన్నీ కేవలం వదంతులేనని, తాను పుట్టుకతోనే కాంగ్రెస్ వాదినని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందువునైన తాను అన్ని మతాలను గౌరవిస్తానని, జైలులో ఉన్నప్పుడు సిక్కు మతం గురించి తెలుసుకున్నానన్నారు.

## సికింద్రాబాద్ లోని అశోకా హొటల్ కు బాంబు బెదిరింపు

- రైల్వే స్టేషన్ సమీపంలో కలకలం
- డాగ్ స్క్వాడ్ తో పోలీసుల తనిఖీలు
- అనుమానాస్పద వస్తువులు ఏవీ దొరకలేదని వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం) సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని అశోకా హొటల్ లో బుధవారం రాత్రి కలకలం రేగింది. హొటల్ లో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో టెన్షన్ నెలకొంది. దీంతో స్టేషన్ కు వచ్చిన ప్రయాణికులు, స్టేషన్ చుట్టుపక్కల ఉన్న చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. హొటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. హొటల్ లో ఉన్న వారందరినీ బయటకు పంపించారు. చుట్టుపక్కల బందోబస్తు ఏర్పాటు చేసి అటువైపు ఎవరినీ అనుమతించలేదు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## - తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27(నిజం చెపుతాం)భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ గురువారం రోజు హైదరాబాదులోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో వారి ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన విజయవంతంగా చేసి సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రికి భువనగిరి ఎంపీ చామల కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి రంగా రెడ్డి,జిల్లా చైర్మన్ బర్రె రాజ్ కుమార్, భువనగిరి మండలం చైర్మన్ బుచ్చల మైసయ్య మరియు పెద్ద అంబర్పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర రావు,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27(నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పనులు ప్రారంభించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,డి.ఆర్.డి.ఏ,టి. నాగిరెడ్డికి మెమోరాండం ఇచ్చినారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ...జిల్లాలో వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధి హామీలో



పనులు కల్పిస్తే మిగతావారు ఏమి పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు,ఇతర పనులు చేయడానికి లేక డబ్బులు రాక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలపైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని, ఈ పనులే చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం కూడా కరెక్ట్ కాదని అన్నారు.కూలీలు ఎక్కువ మొత్తంలో పాల్గొని పనులు చేయడానికి వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని,జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. రానున్న వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు టెంటు,మంచినీరు సౌకర్యం,మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి,జిల్లా నాయకులు వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన ఉమా మహేశ్వర శివాలయంలో శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలకేంద్రం ప్రాచీన ఉమామహేశ్వర శివాలయం శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి సాదు వెంకన్న గుప్తా-సుజాత,సాదు రవికుమార్ గుప్తా-మాధవి,ఉప్పల శ్రీనివాస్ గుప్తా కవిత,శీలవెంకన్న గుప్తా-జయప్రద,దంపతులు అన్నదాతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# తంగేడుపల్లి చెరువును మూసి జనాలతో నింపాలని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డికి వినతి

## - రైతులు మన్నె నరసింహ్మా రెడ్డి,మల్లేపల్లి ప్రముఖ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధిలోని తంగేడిపల్లి చెరువు ను మూసి జలాలతో నింపి తంగడపల్లి,దామెర,గుడిమల్కాపూర్,చిమిర్యాల,మహ్మదాబాద్,కోతలాపూర్,అల్లం దేవి చెరువు,నాగవారిగూడెం,సర్వేల్, మల్లారెడ్డిగూడెం,లింగంవారి గూడెం,గుజ్జా,తదితర గ్రామాల భూగర్భ జలాలు పెంచడానికి తంగడిపల్లి చెరువు మూసి జలాలతో నింపాలని మన్నె నర్సింహారెడ్డి మల్లేపల్లి ప్రముఖ రెడ్డి,రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి ని కలిసి



విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైన్స్ డే సమ్మేళనం




ఆలేరు ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎవరెస్టు పబ్లిక్ హై స్కూల్ లో నెహ్రూ యువ కేంద్ర భువనగిరి వారి సౌజన్యంతో,ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సమ్మేళనం ను శుక్రవారం నాడు ఉదయం ఆ యొక్క పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఒక ప్రకటన తెలిపారు.

# ఘనంగా తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతి

చౌటుప్పల్,ఫిబ్రవరి 27(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతి కార్యక్రమం చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుర్వి నరసింహ గౌడ్ మాట్లాడుతూ తాటి రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశాడని,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పనిచేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేశారని గుర్తు చేశారు.ఆయన బాటలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఏ ఖయ్యూం, బ్లాక్ కాంగ్రెస్ ఐఎన్టియుసి అధ్యక్షులు సామకూర రాజయ్య,నల్ల నరసింహ నాయకులు ఎస్ కే జానీ బాబు,చింతల



సాయిలు,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్,బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి నరసింహ,వర్కాల రవి,ఎండి చాంద్ పాషా,రేఖం గోపి,ఐఎన్టీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్,బొడిగె బాలకృష్ణ,ఊదరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిరకాల మిత్రుడు చేస్తున్న సేవలకు చిరు సత్కారం చేసిన తోటి మిత్ర బృందం




ఆలేరు ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం) కలిసుంటే కలదు సుఖం అన్న నాణుడిని నిజం చేస్తూ,స్నేహం అన్న పదానికి ఉన్న విలువను పెంచేలా చేస్తున్న మాలో ఒకరైన చిరకాల మిత్రుడు,యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ 2011 లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి,తన వృత్తికి పరిపూర్ణంగా న్యాయం చేస్తూ,సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుతం ఆలేరు పోలీస్ స్టేషన్ నందు సీనియర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న తమ తోటి మిత్ర బృందం శాలువాతో ఘనంగా సత్కరించి,నాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గుర్తుచేసుకున్నారు.ఈ సత్కార కార్యక్రమంలో మైదం భాస్కర్,కుంతావత్ కమలాకర్,జూకంటి సంపత్,గంగాధరి పరమేష్,పడకంటి చంద్రశేఖర్,కొండ పరమేష్,అంకిరెడ్డి క్రిష్ణ,మొరిగాడి సిద్దులు,గణగాని శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మొదలైన ప్రాచీన ఉమా మహేశ్వర శివాలయం రథోత్సవం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర శివాలయం జాతరలో భాగంగా రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,దేవాలయ కమిటీ అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్,సాదు వెంకన్న గుప్తా,కృష్ణ కుమార్,సభ్యులు గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తదనంతరం మధ్యాహ్నం అన్నదానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు,

# మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో శివపాతాక జెండా ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి హౌసింగ్ బోర్డ్ లో గల శాఖలో మహా శివరాత్రి సందర్భంగా శివ పతాక జెండా ఆవిష్కరించారు. ఇన్చార్జి బికే చంద్ర అక్కయ్య మాట్లాడుతూ...బ్రహ్మ కుమారీస్ సంస్థ స్థాపించి నేటికీ 89 సంవత్సరాలు పూర్తయిందని స్వయంగా పరమశివుడు ద్వారా స్థాపించబడినటువంటి ఈ సంస్థ మానవాళికి ఎన్నో ఆధ్యాత్మిక సేవలు ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని విశ్వంలో శాంతి స్థాపన కోసం బ్రహ్మ కుమారిస్ పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎం.బాలేశ్వర్,బికె.రామేశ్వర్,ఎం.శ్రీనివాస్,బ్రహ్మచారి, బికె ముత్తిరెడ్డి,బికె అరుణ,ప్రేమలత,సరస్వతి,లావణ్య,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం లో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



మునుగోడు ఫిబ్రవరి 27 (నిజం న్యూస్): మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో శ్రీ శ్రీశ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, ఆలయ చైర్మన్ మునుకుంట్ల కిష్టయ్య, బోయ గాలయ్య, వేముల యాదగిరి, కోనేటి భూమయ్య, జాజుల శంకరయ్య,మునుకుంట్ల గోపాల్, పంతంగి రవి, నందిపాటి వెంకన్న, జాజుల నరసింహ, భీమనపల్లి కిష్టయ్య, భీమనపల్లి నరసింహ, బింగి శంకరయ్య,ఉమ్మెంతల మల్లయ్య, మేకల శేఖర్, వీరుడి శేఖర్, జాజుల సాయి, సింగిల్ మెట్ల బిక్ష, తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా సిరబోయిన మల్లేష్ యాదవ్ నియామకం

మోటకొండూరు ఫిబ్రవరి 27(నిజం చెపుతాం) రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిరబోయిన మల్లేశ్ యాదవ్ ను నియమిస్తూ..రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కి గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సిరబోయిన మల్లేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ...నేను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఏం.ఎ పొలిటికల్ సైన్స్, బి.ఎడ్, ఎల్.ఎల్.బి, పూర్తు చేసి విధ్యార్థి దశ నుండి ఎన్.ఎస్.యు.ఐలో పని చేస్తూ..రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఓటర్ ఎన్రోల్మెంట్,బూత్ లెవెల్,ఆలేరు నియోజికవర్గ కో- ఆర్డినేటర్ గా,జనగామ నియోజికవర్గంకు కాంగ్రెస్ పార్టీ సంస్థా గత ఎన్నికల బ్లాక్ రిటర్నింగ్ ఆఫీసర్ (బి.ఆర్.ఓ) కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో పనిచేయడం జరిగింది. గడిచిన పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా కాంగ్రెస్ పార్టీ పిలుపినిచ్చిన అనేక కార్యక్రమాలను నా ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగిందని, అంతే కాకుండా వంగపల్లి నుండి మోటకొండూరుకు వచ్చే రోడ్డు దగ్గర నేషనల్ హైవే వారు ఏర్పాటు చేసిన యు- టర్న్ రహదారీ వలన ప్రజల ప్రాణాలు పోతాయి అని అక్కడ అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వేలాది మందితో పాదయాత్ర చేయడం జరిగింది. దానిపై హైకోర్టులో " ప్రజా ప్రయోజనాల వాజ్యం" (పి.ఐ.ఎల్) వేసి న్యాయ పోరాటం చేయడం జరిగింది. అలాగే కాటపల్లి దగ్గర ఏర్పాటైన ప్రీమియర్ ఎక్సప్లొజివ్స్ కంపెనీలో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు 80శాతం ఇవ్వాలని నా ఆధ్వర్యంలో కంపెనీ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ ధర్నా కార్యక్రమానికి ప్రస్తుత పంచాయతీ రాజ్ మినిస్టర్ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగిందని అన్నారు.అలాగే కరోన కష్ట కాలంలో కూడా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా యున్న ఆశ వర్కర్లకు, గ్రామ పంచాయతీ వర్కార్ల,నాయి బ్రహ్మన్ లకు,రేషన్ డీలర్లకు,అలాగే పెన్షన్ దారులకు మాస్కులు, హెల్మెట్స్,సానిటైజర్స్, నిత్యవసర వస్తువులు అందజేసి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి మండలంలో నియోజికవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నా సేవలను గుర్తించి నాకు రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ గా నియమించిన మధు యాష్కి గౌడ్ కు,జిల్లా మంత్రులకు,ఎంపీలకు ఎమ్మెల్యేలకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు హృదయ పూర్తిగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు రెంవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న తీరును మరియు రాహుల్



గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని,పార్టీ నామీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని తెలిపారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రి కావాలని రాచకొండ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి27,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ హ(జ్రత్ గాలిప్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి మంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో హ(జ్రత్ గాలిఫ్ దర్గాలో దట్టి కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచకొండ ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలి అంటే అది మన డైనమిక్ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కే సాధ్యం అవుతుంది అన్నారు.గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం పేరుకే రాచకొండ కమిషనరేట్ అని నామకరణ చేశారు తప్ప ఇప్పటి వరకు రాచకొండ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచు కోలేదు అన్నారు.రాచకొండ ప్రాంతం రైతులకుప్రజలకు న్యాయం జరగాలి రాచకొండ ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి అంటే ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలి అప్పుడే పూర్తి స్థాయిలో రాచకొండ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది అన్నారు.మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం ప్రజల మనిషి ఇక డైనమిక్ ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు.



## శివాలయంలో అన్నదాన కార్యక్రమం

### - అన్న ప్రసన్న దాతలుగా ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులు

మునుగోడు ఫిబ్రవరి 27 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని శివరామ ఆలయం క్షేత్రంలో మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముచ్చబోతుల శ్రీను గీతమ్మ దంపతులు అన్నదాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూర నరసింహ గౌడ్, మునుగోడు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఆరేళ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు...



## మాజీ మంత్రి హరీష్ రావు ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

డిండి మండలము,ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం): ఎస్ ఎల్ బిసి ఘటన నేపథ్యంలో ప్రాజెక్టు సందర్శనకు గురువారం నాడు హరీష్ .రావు తో పాటు టిఆర్ఎస్ పార్టీ బృందం డిండి మండల కేంద్రం గుండా బయలుదేరారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హరీష్ రావును కలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, గుంతకండ్ల జగదీష్ రెడ్డి, గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, బిలియా నాయక్ కిషన్ నాయక్ హరీష్ రావు తో పాటు ప్రాజెక్టు సందర్శన నకు బయలుదేరు వెళ్లారు. ఈ కార్యక్రమంలో దిండి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, దిండి టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్, రషీద్, పీర్ మహమ్మద్, బాసిద్, గుర్రం సురేష్, పున్నా లింగమయ్య, జహంగీర్, మల్లప్ప, మల్లేష్ నాయక్, జైపాల్, మైనోద్దీన్, మరియు డిండి మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు అభిమానులు, డిండి టౌన్ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో డిండిలో 95 శాతం పోలింగ్

డిండి. గుండ్లపల్లి,ఫిబ్రవరి 27,(నిజం చెపుతాం) వరంగల్, ఖమ్మం ,నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నల్లగొండ జిల్లా దిండి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ పోలింగ్ స్టేషన్లో 55 ఓట్లు గాను 52 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 95% పోలింగ్ జరిగినట్లు ప్రిసైడింగ్ అధికారి తెలియజేశారు. పోలింగ్ కేంద్రాన్ని దేవరకొండ ఏఎస్పీ మౌనిక దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,సీఐ సురేష్, సందర్శించారు. స్థానిక తహసిల్దార్ఆంజనేయులు, ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినది.



## దిండి లో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

డిండి, ఫిబ్రవరి 27, నిజాం చెబుతాం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దిండి మండల కేంద్రంలోని చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించుకున్నారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో శివపార్వతుల పక్షాన మహేశ్వరం శేఖర్ ఆచారి, హేమలత ,కొట్ర మధు ,లహరి దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణాన్ని స్థానిక పూజారి అజయ్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు హనుమాన్ల కేశవులు ,ఏ టీ కృష్ణ, గ్రామదాసు విష్ణుమూర్తి వంగాల రఘుమారెడ్డి కాయితి పర్వత్ రెడ్డి, కాసం రామస్వామి, వంగాల శేఖర్ రెడ్డి గాదే మనోహర్, గాదే చంద్రమౌళి, ఎల కుర్తి జైపాల్, దినకర్, ఎలా కుర్తి రమేష్, ప్రభాకర్, హనుమండ్ల శ్రీనివాసులు, శ్రీ నివాస్ గౌడ్, మాధవ గౌడ్, మహేశ్వరం గోపాల్, శైలేష్ ,భయ్యా మల్లయ్య, శివాజీ ,బికుమాండ్ల శ్రీనివాసులు కాసం శ్రీనివాసులు, బల్మూరి లక్ష్మయ్య, బల్మూరి వెంకటయ్య, కాసం నరేందర్ పెద్ద ఎత్తున భక్తులు మహిళా భక్తురాలలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు.



## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు హాజరు కాని ఓ పి వో లను విధుల నుండి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ పోలింగ్ విధులు నిర్వహించడానికి నియమించిన సిబ్బంది (ఏపిఓ) లు విధులకు గైర్హాజరు అవడంతో వారిని కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ విధుల నుండి సస్పెండ్ చేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాకినాడ మేక్లారన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రం కాకినాడ డివిజన్లో ముగ్గురు సిబ్బంది, పెద్దాపురం ఆర్డీవో ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ పంపిణీ కేంద్రం పెద్దాపురం డివిజన్ కు ఐదుగురు సిబ్బంది (మొత్తం 8 మంది) ఓ పి ఓ లు విధులకు హాజరు కానందున వారిని ఎన్నికల నిబంధనల మేరకు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆ ప్రకటనలో వివరించారు. ఇద్దరు మైక్రో అబ్జర్వర్లు విధులకు హాజరు కానందున వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత బ్యాంకులకు ఆదేశాలు జారీచేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులకు ఎవరైనా హాజరు కాకపోయినట్లయితే ఎన్నికల నిబంధనల మేరకు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## సేవా కార్యక్రమాలతో సంతృప్తి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 27:- పేదలకు చేసే సేవా కార్యక్రమాలతో ఎనలేని సంతృప్తి లభిస్తుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. సిఎస్ఆర్ కమిటీ చైర్మన్ (హర్యానా) యోగేందర్ సింగ్ భాటి జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు,కడప జిల్లా కమ్మ అధ్యక్షులు దొడ్డపనేని శేషాద్రి నాయుడు, స్వామి చేతుల మీదుగా పేదలకు అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీలో 1007వ రోజు భోజన వసతి కల్పించారు. కడప జిల్లా కమ్మ అధ్యక్షులు సోదరులు దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ మిత్రుడు యోగేంద్ర సింగ్ భాటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సుబ్బు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో ఆయన జన్మదిన వేడుకలు జరగడం సంతోష%శీ% కలిగించిందన్నారు.సుబ్బు మాట్లాడుతూ సిఎస్ఆర్ కమిటీ చైర్మన్ హర్యానా యోగేంద్ర సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాక నాగబాబు అన్నపూర్ణ ఫిరోజ్ సలీం ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ అనోస్మియా దినోత్సవం...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజాం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 27:-స్థానిక నాగమల్లి తోట జంక్షన్ వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన "ప్రపంచ అనోస్మియా" అవగాహన దినోత్సవం సందర్భంగా చెవి ముక్కు గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డా లక్షణ్ ప్రసాద్ చే అనోస్మాయా పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"అనోస్మియా అనేది వాసన చూసే శక్తి కోల్పోవడం అని, ఈ వైద్య పరిస్థితి గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 27న జరుపుకుంటామని అన్నారువైరల్ ఇన్ఫెక్షన్లు, తల గాయాలు, ముక్కులో పాలిప్స్, కొన్ని మందులు లేదా నాడీ సంబంధిత రుగ్మతలు వంటి వివిధ కారణాల వల్ల ఇది సంభవించవచ్చని,గ్యాస్ లీకేజీలు లేదా పొగ వంటి వాసనలను గుర్తించే సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉన్నందున అనోస్మియా ఒక రకంగా భద్రతా సమస్య కావచ్చని. అందువల్ల అకస్మాత్తుగా వాసన కోల్పోవడం లేదా వాసన గ్రహించే శక్తి గణనీయంగా తగ్గినట్లయితే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం అని తెలిపారు.అనోస్మియా అనేది నాసికా పాలిప్స్ లేదా సైనసిటిస్ వంటి అంతర్లీన వైద్య పరిస్థితి వల్ల సంభవిస్తే, అంతర్లీన పరిస్థితికి చికిత్స చేయడం వల్ల వాసనను గ్రహించే శక్తిని తిరిగి పొందవచ్చని,అనోస్మియాకు కారణమయ్యే ముక్కు లేదా సైనస్‌లలో నిర్మాణ సమస్యలను సరిచేయడానికి శస్త్రచికిత్స అవసరం కావచ్చని అన్నారు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" వాసన చూసే సామర్థ్యం మన రుచి చూసే సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని వాసన చూడకుండా, మన రుచి మొగ్గలు (టేస్ట్ బడ్స్ ) కొన్ని రుచులను మాత్రమే గుర్తించగలవని మరియు ఇది జీవన నాణ్యతను ప్రభావితం చేస్తుందని అన్నారు. ఎప్పుడైనా వాసన కోల్పోయినట్టు అనిపిస్తే తక్షణమే వైద్య సహాయం తీసూకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, డా శ్రీవల్లి ,డా నాగేంద్ర, డా సిరాజ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.




## పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా(నిజం న్యూస్)ఫిబ్రవరి: 27 చిలకలూరిపేట పట్టణంలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూల్ లో ఓటు వేసిన ప్రత్తిపాటి పుల్లారావు గారు. ఓటు వేసిన అనంతరం శారద హైస్కూల్, యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లో పోలింగ్ బూత్ ల పరిశీలిస్తున్నారు. బూత్ లు పరిశీలించి, స్థానిక నాయకులకు పలు ఏజెంట్లకు సూచనలిచ్చారు. ఏజెంట్లు 100 శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలనీ తెలిపారు.



## యాదాద్రి బ్రహ్మోత్సవాలకు గవర్నర్ కు ఆహ్వానం

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 27(నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1 న ప్రారంభమై 11 ముగియనున్నాయి. మార్చి 8న నిర్వహించే స్వామివారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు గురువారం రాజ్ భవన్ లో దేవస్థాన ఈవో భాస్కరరావు ఆహ్వాన పత్రిక అందజేశారు.



## ఓటు వేసిన ప్రజాప్రతినిధులు

మచిలీపట్నం,ఫిబ్రవరి 27,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంంధించిన పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది.మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో పోలింగ్ కు పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు వేయడానికి ఉత్సాహంగా తరలి వచ్చారు.అలాగే పలువురు ప్రజాప్రతినిధులు సైతం అదే ఉత్సాహంతో తమ ఓటును వినియోగించుకోవడానికి తరలి వచ్చారు.అందులో భాగంగా హిందూ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ భూత్ వద్దకు రాష్ట్ర బొగ్గు, గనులు శాఖ మంత్రి కొల్లురవీంద్ర వచ్చి తన ఓటును వినియోగించుకున్నారు.అలాగే బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కూడా వచ్చి తన ఓటు వేశారు.



## ఘనంగా స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం

. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 27 :రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి కొంతమంది వ్యక్తులు ఒక పేరుతో సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా సమాజ సేవ చేయడాన్ని స్వచ్ఛంద సేవా సంస్థగా పిలుస్తామని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందిస్తాయని అన్నారు. లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ తదితర సంస్థలు ప్రపంచవ్యాప్తంగా సమాజ సేవ కోసం నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పిల్లి నాగేశ్వరరావు, అభినయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం. శ్రీధర్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్స్ సేవ్ సర్వ్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ చేసే సేవ కార్యక్రమాలు

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ కడప మండలం వేములవాడ గ్రామం నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 27:-కాకినాడ రూరల్ కరప మండలం వేములవాడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు 200 మందికి పీపుల్స్ సేవ్ సర్వ్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ పాట్నీడి పాలవేణి ,మండల విద్యాశాఖ అధికారిని కేబి కృష్ణవేణి మాట్లాడుతూ ఈ ట్రస్ట్ చేసే సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మీ సేవా కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో అదృష్టమని ఆమె చేతుల మీదుగా 25 వేల రూపాయల ఉపకారణాలను విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది ఎంఈఓ 2 పత్తి సత్యనారాయణ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు వెళ్లేటప్పుడు ఏ విధమైన ఆందోళన చెందకుండా ప్రశాంతమైన మనసుతో మొదటగా వచ్చిన ప్రశ్నలకు సమాధానం రాసి ఆ తరువాత ప్రతి ప్రశ్నను ఒకటికి రెండుసార్లు చదివి సరైన సమాధానం రాసి మంచి మార్కులుతో విజయం సాధించాలని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు అలాగే ఎంపీడీఓ ఎం అనుపమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా స్కూలుకు వెళ్లి టీచర్స్ చెప్పినా పాఠములను దృష్టిలో పెట్టుకుని వాటిని క్రమ పద్ధతిలో చదువుకుంటూ పరీక్షలకు సిద్ధమవ్వాలని అలాగే ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి మహత్తరమైన సామాజిక కార్యక్రమాలను చేస్తున్నటువంటి ట్రస్ట్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారుకార్యక్రమంలో హై స్కూలు అధ్యాపక బృందం పెద్దలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# దిగజారుతున్న దర్జీల బతుకులు...

**- నేడు ప్రపంచ దర్జీల దినోత్సవం**
**- రెడీమేడ్ దుస్తులపై యువత చూపు**
**- వృత్తి పట్ల ఆసక్తి చూపని నేటి తరం**

మచిలీపట్నం,ఫిబ్రవరి27,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.గత మెంతో ఘనం, వర్తమానం దయనీయం.ఇది నేటి దర్జీల బ్రతుకులు.ఒక్కప్పుడు దర్జాగా బ్రతికిన దర్జీల బ్రతుకులు నేడు చితికిన బ్రతుకులుగా మారిపోయాయి.రెండువేల దశకం వరకు వృత్తిలో తలమునకలుగా మారి,తలెత్తి మాట్లాడటానికి సైతం సమయం చిక్కక,ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా పనిచేస్తూ,అన్నం తిన్నామా అన్న విషయాన్ని సైతం మర్చి పోయి పనిచేసిన దర్జీలకు నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది.పనిదొరికితే చాలు వచ్చే డబ్బులతో కొద్ది రోజులు ఇల్లు గడిచిపోతుందిలే అన్న ఆనందం తప్పితే నేడు నెల రోజులు పూర్తిగా పని దొరుకు తుంది అన్న ధీమా ఏ మాత్రం కనిపించటం లేదు.గతంలో చేతినిండా పని,చేతిలో పని చేసే కుర్రవాళ్ళు,ఎప్పుడూ చూసినా కుట్టు మిషన్ల చప్పుడుతో కళ కళ లాడే టైలర్ షాపులు,నేడు కలా హీ కనిపిస్తున్నాయి.అతికొద్ది మంది టైలర్ షాపులు మాత్రమే కొద్దో గొప్పో పనితో నడుస్తున్నాయి.నేడు సినిమా థియేటర్లు ఏ విధంగా మూతపడి కనుమరుగు అవుతున్నాయో,అదేవిధంగా టైలర్ షాపులు కూడా కాలక్రమేణా మూత పడుతూ వొస్తున్నాయి.పాత తరం ప్రజలు తమ బట్టలు కుట్టించుకోవటానికే ఇష్టపడేవారు.కానీ కాలక్రమేణా రెడీ మేడ్ వ్యవస్థ దాని స్థానాన్ని ఆక్రమించింది.నవతరం రీడైమెడ్ రంగానికి ఆసక్తి చూపటం,దానిపట్ల ఆకర్షితులు కావటం ప్రారంభించారు.కాలాను గుణంగా వచ్చే మార్పులకు తగ్గట్టుగా దర్జీలు మారకపోవటం సైతం వారికి శాపంగా మారిందని.కొత్తగా వచ్చే కొత్త కొత్త మోడల్స్ కు అనుగుణంగా దర్జీలు తమను మార్చుకోక పోవటం వక కారణం.దానికి తోడు కుట్టించు కున్న దానికంటే, రిడిమెడ్ దుస్తులే కాస్త చౌక దొరుకుతున్నాయన్న భావన ప్రజల్లో వ్యక్త మవుతోంది.ఇందులో కూడా వాస్తవం లేకపోలేదు.నేడు వక జత బట్టలు కుట్టించుకుంటే కనీసం తక్కువలో తక్కువగా ఏడు వందల రూపాయలు ఖర్చు అవుతుంది.బట్టలు కు కనీసం వెయ్యి రూపాయలు ఖర్చు అవుతుంది.వెరిసి పదిహేడు వందలు ఖర్చు లేనిదే జత బట్టలు రావటంలేదు.అదే రీడీమెడ్ బట్టలకు అదనంగా మరో రెండు వందలు కలుపుతే చాలు మనకు నచ్చినవి రెండు జతల బట్టలు వస్తున్నాయి.దాదాపు రెండు దశాబ్దాల నుండి క్రమేణా యువతతో పాటు,మధ్య వయస్సు కల్గిన వారు సైతం కూడా రీడిమెడ్ దుస్తుల పట్ల ఆసక్తి చూపిస్తున్నారు.ఈ మధ్య కాలంలో సైతం వృదులు సైతం కూడా రెడీ మేడ్ డిస్తులకే ప్రాదాన్యత ఇస్తుండటం విశేషం.నేడు పట్టణాల్లో సైతం కుట్టుకూలికి వెయ్యి రూపాలు దర్జీలు డిమాండ్ చేస్తున్నారు.ఇక నగరాల్లో ఐతే చెప్పక్కర్లేదు,ఎవరి ఇష్టం వారిదే అన్న చందాన రేట్లు పెంచుకుంటూ పోతున్నారన్న అసంతృప్తి ప్రజల్లో వ్యక్త మవుతోంది.వీటి కారణంగా ప్రజల్లో రిడైమెడ్ వ్యవస్థపై దృష్టి మళ్ళింది.నేడు ఎక్కువ శాతం మంది రెడిమెడ్ ప్రపంచానికే మల్లుతున్నారు. రెడీ మేడ్ వ్యవస్థకు పోటీగా సాంప్రదాయ దార్జీలు నిలబడలేక పోతున్నారు.దాని ఫలితంగా క్రమేణా ఈ వృత్తి నుండి మరో వృత్తికి ధర్జీలు వెళ్ళిపోతున్నారు.గతంలో దర్జాగా బ్రతికిన దర్జీల బ్రతుకులు



నేడు కలా కాంతులు తప్పి వెలవెల బోతున్నాయి.కర్ణుడి చావుకు కారణాలు ఎన్నో అన్నట్లు దర్జీల జీవితాలు కూడా దారి తప్పటానికి కారణాలు ఎన్నో.గతి లేక కొనసాగుతున్న: ప్రస్తుతం దర్జీల జీవితాలు గతి తప్పాయని,గత్యంతరం లేక ఈ వృత్తినే నమ్ము కున్నానని షేక్ సుభాని వాపోతున్నాడు.దాదాపు గత 40 సంవత్స రాలు గా ఇదే వృత్తిలో కొనసాగుతున్నానని,కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో దీనిపై బ్రతకడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇరవై సంవత్సరాల క్రితం చేతి క్రింద ఐదు,ఆరుగురు పనివాళ్ళు వుండే వారని నేడు ఎవ్వరూ ఈ వృత్తిలోకి రాకపోవటంతో ఒక్కడినే పనిచేసుకుంటున్నా నని చెప్పాడు.రెడీ మేడ్ రంగం తమను దెబ్బ తీసిందని ,ఎక్కువ శాతం మంది వాటికే ఇష్ట పడుతున్నారని విచారం వ్యక్తం చేశాడు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అనపర్తి ఏం. ఎల్.ఏ.



తూర్పుగోదావరి జిల్లా ఫిబ్రవరి 27 నిజం చెప్తా న్యూస్ అనపర్తి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనపర్తి తహసీల్దార్ కార్యాలయంలోని 151 పోలింగ్ బూత్ లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్బంగా తమ ఓటు హక్కును అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే డా"చదలవాడ అరవిండ్ బాబు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:27పల్నాడు జిల్లా నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను కొనసాగించే విధంగా పట్టభద్రులు అలోచించి తమ ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటుహక్కు వినియోగించుకున్న సమాజ సేవకులు గాలిపేల్లి కుమార్




కరీంనగర్ ఫిబ్రవరి 27(నిజం చెపుతాం ) ఎమ్మెల్సీ ఎన్నికల ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖ సంఘ సేవకులు గాలిపెల్లి కుమార్ కరీంనగర్ పట్టణంలోని సుభాష్ నగర్ సీ హాస్టల్ ని 211 పోలింగ్ బూత్ కేంద్రంలో గురువారం పట్లభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు గాలిపెల్లి కుమార్ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ విద్యాధికులు ప్రతి ఒకరు అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి అభ్యున్నతికి తోడ్పాటు అందించే వారిని ఎన్నుకోవాలన్నారు.

## అంగరంగ వైభవంగా శివ కళ్యాణం



చందుర్తి ఫిబ్రవరి 27(నిజం న్యూస్): గురువారం రోజున చందుర్తి మండలం ఎనుగంటి గ్రామంలో శివ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ మహోత్సవంలో ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ వారు మాట్లాడుతూ... స్వామివారి ఆశీస్సులు మండల ప్రజల అందరి పైన ఉండి, పంటలు సమృద్ధిగా పండి, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు

**- జిల్లాలోని 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**
**- భద్రత ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత డిఎస్పీ లకు, ఇతర అధికారులకు ఆదేశాలు**
**- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపీఎస్)**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అనకాపల్లి జిల్లా): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతయుతంగా, పారదర్శకంగానిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లాఎస్పీ తుహిన్ సిన్హా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ... గురువారం జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని 24 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసుఅధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించు కొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు మినహా ఎవ్వరూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుండాచూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎవ్వరూ గుమిగూడి ఉండ కూడదని , ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు. పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను



శాంతియుతంగా నిర్వహించేందుకు గాను పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సురక్షితంగా తరలించే విధంగాను, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.

# కూటమి రాక్షస పాలనలో రక్షక భటులకే రక్షణ లేకుండా పోయింది

**- అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**

తూర్పుగోదావరి జిల్లా ఫిబ్రవరి 27 నిజంచెపుతా న్యూస్ అనపర్తి.. అనపర్తి నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లో రాక్షస పాలన సాగుతుందని.. ప్రజలకు రక్షణ కలిగించవలసిన రక్షకభట్లపైనే దాడులకు పాల్పడుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తనయుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకకు బందోబస్తు లో ఉన్న పోలీసు ఉన్నత అధికారిపై కొందరు ఆకతాయిలు దాడికి పాల్పడి చేతిని ఫ్రాక్చర్ చేసిన ఇప్పటిదాకా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పందించకపోవడం దాడులను ప్రోత్సహించడమా అని ప్రశ్నించారు.. అనపర్తి నియోజకవర్గం లో పేకాట క్లబ్బులు విచ్చలవిడిగా జరుగుతున్న పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని, ఎమ్మెల్యే స్వగ్రామమైన రామవరం లో రోజుకు లక్ష రూపాయలు పైగా నాయకులకు మామూలు రూపంలో అందుతున్నాయని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు.. నియోజకవర్గంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న అధికారులు నిమ్మక నిరత్తినట్టు ఉన్నారని, మద్యానికి బానిసలైన యువకులు మద్యం మత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.. తక్షణమే పోలీసు అధికారిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని.. అనపర్తి నియోజకవర్గం లో అక్రమంగా సాగుతున్న మధ్యక్రయాలు, పేకాటకబ్బులపై చర్యలు తీసుకోవాలని అనపర్తి




మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు...

# ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి ఫిబ్రవరి 27(నిజం న్యూస్):ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రం వద్ద పట్టభద్రులనుఓటు అభ్యర్థించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్... వారు మాట్లాడుతూ....... నేడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్దులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలి.. నేటి పోలింగ్ సరళి చూస్తుంటే పట్టభద్రులందరూ నరేందర్ రెడ్డి కి ఆశీర్వాదాలు ఇస్తున్నట్టుగా ఉంది.. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలో వివరంగా చెప్పారు.. గత 14 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నాం.. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇవ్వడం, 60 వేల పైచీలకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది.. నూతన విద్యా విధానంలో మార్పులు తెస్తూ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. రైతు వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది.. గత బీజేపీ, బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు.. మొదటి నుండి బిఆర్ఎస్ బీజేపీ అన్నీ విషయాలలో మద్దతుగా ఉంది... ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని పోటీలో పెట్టకుండా బీజేపీ కి మద్దతు ఇస్తుంది.. అభివృద్ధితో కాంగ్రెస్ పార్టీ వస్తుంటే బీజేపీ మతం పేరుతో వస్తుంది. నాకు తోడుగా నరేందర్ రెడ్డి ఉంటే



మనం ప్రాంతం మరింత ముందుకు పోతుంది.. పట్టభద్రుల అందరు తమ అమూల్యమైన ఓటు నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించగలరు అని కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

చందుర్తి ఫిబ్రవరి 27(నిజం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో శ్రీ శివ పార్వతిల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు... స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**- నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి**



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 27 నిజం చెబుతాం శతాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబం జిల్లా లో ఏదన్నా వుంది అంటే అది జెన్నారెడ్డి కుటుంబంకష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి అండగా వుంటూ కష్టం వచ్చింది అని ఎవరు తలుపు తట్టిన నేనున్న అంటూ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మొన్న జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 5 గురు ఎమ్మెల్యే లకు అత్యధిక మెజార్టీని ఇచ్చిన భరత్ చందర్ రెడ్డి గారికి ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా మెజారిటి కార్యకర్తలు,నాయకులు,కోరుకుంటున్నారు.. కావున ఏఐసీసీ మరియు పీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులను కోరుచున్నాను ఎడ్ల నరేష్ రెడ్డినెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

# షార్ట్‌సర్క్యూట్‌తో డెకరేషన్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం

**- సుమారు 10లక్షల మేర సామాగ్రి కాలి బూడిద**



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 27 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి మెరుగు భరత్ సౌండ్స్ అండ్ డెకరేషన్ టెంట్ హౌజ్ గోడౌన్‌లో విద్యుత్ సర్క్యూట్ తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు మంటలు చేలరేగడంతో గదిలో ఉన్న ఎల్ఈడీ లైటింగ్‌వైర్లు, సర్వీసు వైర్లు, సౌండ్ సిస్టం తదితర ఎలక్ట్రికల్ సామాన్లు వివిధ సరుకులు కాలి బూడిదయ్యాయి. సుమారు 10లక్షల మేర సామాగ్రి నష్టం వాటిలిందని బాధితులు తెలిపారు.

# రాజుల కొత్తపల్లి గ్రామంలోని పురాతన ఆలయాలను సందర్శించిన పురావస్తు శాఖ అధికారి



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 27 నిజం చెబుతాం మహబూబాబాద్ జిల్లా:, రాజుల కొత్తపల్లి గ్రామంలోని పురాతన ఆలయాల చరిత్రను వెలుగులోకి తేవడానికి ఇటీవల కాలంలో గ్రామ యువత పురావస్తు శాఖకు విజ్ఞప్తి చేయగా, తాజాగా పురావస్తు శాఖ అధికారి బాబు గారు గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్శనలో వేణుగోపాలస్వామి ఆలయం, బాలాజీ స్వామి ఆలయాలు 11వ శతాబ్దానికి చెందినవని అధికారి స్పష్టం చేశారు. ఈ ఆలయాలకు చారిత్రక ప్రాధాన్యత ఉన్నదని పేర్కొంటూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామ చరిత్రను వెలుగులోకి తేవడానికి పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్, చొక్కా చారి ,యాకయ్య, అశోక్ హరీష్, , పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ ఆలయాల సంరక్షణకు ప్రభుత్వ సహకారం అందించాల్సిందిగా కోరారు.

# కాంగ్రెస్ ను వీడే ప్రసక్తే లేదు...

**- పార్టీ మార్పు వార్తలు అవాస్తవం**
**- ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల అడుగుజాడలో నడుస్తాం**
**- పిఎసిఎస్ చైర్మన్ హరిప్రసాద్, సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి**



తొర్రూరు ఫిబ్రవరి 27(నిజం చెప్పుతాం)పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని డిసిసిబి డైరెక్టర్, తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మా కుటుంబంలో శుభకార్యాలు, సొంత పనులు ఉండడంవల్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి లను కొన్ని రోజులు కలవకపోవడంతో కొంతమంది తమపై దుష్ప్రచారాలు చేశారని అన్నారు. తాము కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం కాదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిరోజు యశస్విని, ఝాన్సీ రెడ్డిలతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి దయాకర్ రావు ఓ పెళ్లి ఫంక్షన్ లో కలిసి మాట్లాడితే పార్టీ మారుతున్నట్లు ప్రచారాలు చేశారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 6 ఎంపీపీ, 6 జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికైనా తమపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, ఎర్రబెల్లి రాఘవరావు, చాపల బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి, మాజీ మున్సిపల్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, శ్రీనివాస్ చారి, అరవింద్, వెంకన్న యాదవ్, బంగారు శంకర్, మహేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిదిరాల రవి, హేమంత్ నాయక్, ఆకుల రవి, మాలోత్ శంకర్, మల్లారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం...



తొర్రూరు ఫిబ్రవరి 27(నిజం చెప్పుతాం) జరుగుతున్న వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. ఈరోజు తొర్రూరు పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మూడు స్థానాల్లో విజయ ఢంకా మోగించబోతోందని తెలిపారు. ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, నిరుద్యోగ వర్గాలకు అనేక హామీల మీద హామీలను గుప్పించి అమలులో పూర్తిగా వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి సర్కారు కు ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదు అని తెలిపారు. 317 జీవో వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ పోరాటం చేసింది అని గుర్తెరిగి వారంతా తమ మద్దతు బీజేపీ అభ్యర్థులకు అందించి గెలిపించి ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు జంజిరాల నాగరాజు, బీజేపీ జిల్లా,మండల నాయకులు పూసాల శ్రీమాన్, శివరాజ్ యాదవ్,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్,గట్టు రాంబాబు,రచ్చ కుమార్, బొచ్చు సురేష్, విష్ణు,గడల శేఖర్, గట్ల భరత్, శివ, సంతోష్, నవీన్, శ్రీనాథ్,యాకన్న,రవి,భషీర్, సురేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్కానింగ్ ఎమ్మారై స్కానింగ్ తక్షణమే ఏర్పాటు చేయాలి

**- భూపాలపల్లి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన నాన్యమైన వైద్యం అందించాలి.**
**- ప్రతి ఆరోగ్య సమస్యకు పరిష్కార మార్గం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పరిష్కార మార్గం చూపాలి.**
**- ప్రభుత్వం మరియు జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలి.**
**- లేనియెడల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వ ఆసుపత్రి ముందు, కలెక్టరేట్ ముందు ధర్నాలు నిర్వహిస్తాం.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 27: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చెయ్యగ ఈ సమావేశంలో పాల్గొన్న లీడర్ అంబాల అనిల్ కుమార్ మాదిగ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్బండ వర్గాల ప్రజలకు పేద వర్గాల ప్రజలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు దళిత వర్గాల ప్రజలకు ఎస్సి, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, బహుజన వర్గాల ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అడవి ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్న ఆదివాసులకు, గోండు, కోయ, లంబాడి, యానాది, కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ బతుకుతున్న ప్రజలందరికీ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందుబాటులో లేక అనారోగ్య సమస్యలతో బాధపడే పేద వర్గాల ప్రజలకు సరైన మార్గం చూపాలని అంబాల అనిల్ కుమార్ అన్నారు భూపాలపల్లి జిల్లాలో ఉన్న వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం అందించకపోవడం సమస్యలకు అనుగుణంగా పరికరాలు లేకపోవడం చాలా బాధాకరమని మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు అంబాల అనిల్ కుమార్ గ్రామీణ ప్రాంతాల్లో నుంచి ఇతర దూర ప్రాంతానుంచి కనీసం ఆసుపత్రికి రావడానికి కూడా ప్రజల దగ్గర డబ్బులు లేనటువంటి పరిస్థితులు అలాంటి పేద వర్గాల ప్రజలకు ప్రతి సమస్యకు పరిష్కార మార్గం లేక వైద్యం అందుబాటులో లేక ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి పేద వర్గాల ప్రజల రోగులను ఎంజీఎం కి తరలించడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో నుంచి ఇతర ప్రాంతాల్లో నుంచి జిల్లా కేంద్రానికి రావడానికి ఆర్థికంగా డబ్బు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ప్రజలు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మరియు ఇతర హైదరాబాదులో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్పిటల్స్ వైద్యం కోసం సమస్యను బట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు జిల్లా కేంద్రానికి రావడానికె తీవ్రమైన ఇబ్బంది పడుతున్న ప్రజలు భూపాలపల్లి జిల్లా వంద పడకల హాస్పిటల్ లో సరైన వైద్యం లేక సిటీ స్కానింగ్ ఎమ్మారై స్కానింగ్ మరియు సరైన ఆపరేషన్ థియేటర్ లేక అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపడానికి సమస్యకు తగినట్టు పరికరాలు లేక ఇతర ప్రాంతాలకు పేద వర్గాల ప్రజలను పంపిస్తున్నారు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లిన పేద వర్గాల ప్రజలు ఆర్థికంగా డబ్బులు లేక తినడానికి తిండి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు కావున తక్షణమే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పేద వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సమస్యలకు పరిష్కారం మార్గం చూపే విధంగా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని డెవలప్మెంట్ చేయాలని ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉండే విధంగా ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిని డెవలప్మెంట్ చేసి జిల్లాలో ఉన్న ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకున్న సమస్యలు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని జిల్లా అధికారులను కోరుతున్నాము జిల్లా కలెక్టర్ గారిని హాస్పటల్ సూపర్డెంట్ గారిని జిల్లా డిఎంహెచ్వో గారిని మరియు జిల్లాలో ఉన్న వైద్యాధికారులను కోరుతున్నాము ఉచిత న్యాయమైన వైద్యం అందించాలని జిల్లాలో ఉన్న అధికార యంత్రాంగాన్ని మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము వారం పది రోజుల్లో సమస్యలకు పరిష్కార మార్గం చూపకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రి ముందు సమస్యలను ఉద్దేశించి కలెక్టరేట్ ముందు సమస్యలు పరిష్కరించేదాకా ధర్నాలు చేపడతామని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని పిలుపునిస్తున్నాము అని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు లీడర్ అంబాల అనిల్ కుమార్ మాదిగ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు రాజేందర్ నాగరాజు రాజకుమార్ గణేష్ రాజు రణధీర్ రామంజు లక్ష్మీ సాయి మరియు తదితర మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమనీకి ఊపిరి పోసిన బియ్యాల జనార్దన్ సార్ కు ఘన నివాళి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**



కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 27(నిజం న్యూస్ ) తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆదివాసీల ఆత్మ బంధువు బియ్యాల జనార్దన్ రావు సార్ వర్ధంతి సందర్భంగా బితెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క గారి ఆదేశాల మేరకు లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో బియ్యాల జనార్దన్ రావు సార్ గారి వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్యలి గారు మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దళిత పీడిత బహుజన వర్గాలకు వెన్నుదన్నుగా నిలబడి ఆదివాసీల ఆత్మబంధువై పేరు లిఖించుకున్న ఉద్యమకారుడు బియ్యాల జనార్దన్ రావు సార్ గారు మన మధ్య లేకపోవడం ఈ ప్రాంతానికి తీరని లోటు.. తెలంగాణ ఉద్యమంలో తన వాక్కు చతుర్యంతో ప్రతి పల్లెలో ఉద్యమ స్ఫూర్తిని నింపి తెలంగాణ పోరాటంలో మన కొత్తగూడ మండలానికి ఒక గుర్తింపు తీసుకొచ్చారని జోహార్ జనార్దన్ సార్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వర్రావు, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూపుసింగ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ , కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు భోజనానికి ప్రశాంత్ రెడ్డి, ఓబీసీ జనరల్ సెక్రటరీ వల్లెపు రంజిత్, యూత్ ఉపాధ్యక్షులు చొప్పారి కుమార్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలం వెంకన్న, బానోత్ దేవేందర్, యాదగిరి కిరణ్, మెకానిక్ వెంకట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,,,

## మార్చ్ 2 న వనపర్తిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27 (నిజం చెపుతాం)అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.వనపర్తి జిల్లా సహా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.చిన్నారెడ్డి అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిపై నిర్ణయం తీసుకుంటానని చిన్నారెడ్డికి హామీనిచ్చారు.మార్చి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి వనపర్తిలో పర్యటించనున్నట్లు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో తనతోపాటు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని, ఆ తరువాత వనపర్తి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతారని శ్రీ జిల్లెల చిన్నారెడ్డి వివరించారు.

## మార్చ్ 02 న ముఖ్యమంత్రి వనపర్తికి రాక



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27(నిజం చెపుతాం)మార్చి 2న జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల పై గురువారం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో హెలిప్యాడ్ ఏర్పాట్లు, ముందు భాగంలో నిర్వహించనున్న ప్రజాపాలన – ప్రగతి బాట బహిరంగ సభకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.అదేవిధంగా ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఎలాంటి ఏర్పాటు చేయాలి అనే విషయాలపై పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులతో చర్చించారు.వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వారి చేతుల మీదుగా జరిగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జాబ్ మేళా, నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కలక్టర్ ను సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు , ఇటీవల వనపర్తి జిల్లా నుండి బదిలీ పై వెళ్లిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ప్రస్తుత ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భావనాల కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ వేంకటేశ్వర రావు, సి. ఐ, ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి వచ్చిన అంబర్ పేట్ ఫ్లైఓవర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫి బ్రవరి 27 (నిజం చెబుతాం)హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. గోల్నాక చర్చి నుంచి ఛే (6) నంబర్ మీదుగా అంబర్పేట్ వరకు నిర్మించిన ఈ( ఫ్లై ఓవర్ )పైవంతెనపై నేటి నుంచి వాహనాలను అనుమతిస్తున్నారు. రూ.445 కోట్లతో 1.65 కి.మీ పొడవునా 4 లేన్లతో దీన్ని నిర్మించారు. 2018లో దీనికి శంకుస్థాపన చేశారు. ఉప్పల్ నుంచి ఎంజీబీఎస్, సిటీ నుంచి వరంగల్ హైవే వైపు వెళ్లే వారికి ట్రాఫిక్ దగ్గరున్నట్లుగా తెలిపారు

# రియాల్టర్లతో కుమ్మక్కై నా భూమిని లాక్కుంటున్న నా తమ్ముడు...

**- ఇంజక్షన్ ఆర్డర్ వచ్చినప్పటికీ నా భూమిపై నాకు హక్కు లేదా.**

**- అధికారులు రియాల్టర్ల అండదండలతో భయభ్రాంతులకు గురి చేస్తున్న నా తమ్ముడు.**

**- ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్న బాధితుడు వల్లపు సాయిలు.**

తొర్రూరు ఫిబ్రవరి 27(నిజం చెప్పుతాం)రియాల్టర్లతో నా తమ్ముడు కుమ్మక్కై కోర్టు నుండి నాకు ఇంజక్షన్ ఆర్డర్ వచ్చినా కూడా 2019 నుండి నా పేరు పై పట్టా పాస్బుక్ ఉన్నా కూడా అధికారులు రియాల్టర్ల అండదండలతో నన్ను భయభ్రాంతులకు గురిచేస్తూ నేను లేని సమయం చూసి రాత్రికి రాత్రే డోజర్లు కంప్రెసర్ ప్రోక్ లైనర్లతో పనులు వేగవంతం చేసి నాకు పట్టా ఉన్న భూమిలో లోతైన బొందలు తీస్తూ బండలు పగలగొట్టి ఆ కందకాలలో వేసి పూడుస్తూ భూమిని కబ్జా చేసే యోచనలో ఉండగా నేను నా కుటుంబ సభ్యులు వెళ్లి ప్రశ్నించగా ఏం చేసుకుంటావో చేసుకోకు అంటూ మమ్ములను



నోటికి వచ్చినట్టు తిడుతూ ఎక్కువ మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తూ మాపై దాడికి ప్రయత్నిస్తూ నా భూమిని కబ్జా చేయడానికి నా తల్లి తమ్ముడు ప్రయత్నిస్తున్నారని తొర్రూరు మండలం మాటేడు గ్రామంలోని బాధితుడు వల్లపు సాయిలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. గురువారం మండలంలోని మాటేడు రెవెన్యూ పరిధిలోని నా సొంత భూమిలో దౌర్జన్యంగా కనీలు నాటే ప్రయత్నం వస్తుండగా ఆపే ప్రయత్నం చేయగా మాపై తిరగబడ్డారని అన్నారు. 2019లో నా పేరు మీద పట్టా పాస్ బుక్ కూడా ఉందని ఈ విషయంపై కోర్టు నుండి ఇంజెక్షన్ ఆర్డర్ వచ్చినా కూడా అధికారులు నాకు సహకరించకుండా రియల్ టర్లకు సహకరిస్తున్నారని... ఈ భూమి నాదో కాదో పక్క భూమి వాళ్ళను కూడా విచారణ చేసి తెలుసుకోవాలని అధికారులకు సూచించిన కూడా నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ విషయంపై మీడియా పత్రికా విలేకరులు మీ పత్రికలలో టీవీలలో ప్రచురించి నాకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ విషయంపై స్థానిక ఎస్సైని చరవాణి ద్వారా వివరణ కోరగా వల్లపు సాయిలు అనే వ్యక్తిపై వారి కుటుంబ సభ్యులు తల్లి, తమ్ముడు వెంకన్నాలు మా అమ్మ పేరు మీద ఉన్న భూమిని మా అన్న (నా కొడుకు) పట్టా చేయించుకున్నాడని ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టించిన బట్టుపల్లి వైద్యుని హత్యయత్నం కేసును సేదించిన మిల్స్ కాలనీ పోలీసులు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 27 నిజం చెప్పుతా%శీ% వరంగల్ రాష్ట్రవ్యాప్తంగా సంచులను సృష్టించిన వైద్యుడు సుమంత్ రెడ్డి పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసిన మిల్స్ కాలనీ పోలీసులు . ఈరోజు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో వరంగల్ ఏసిపి నందిరా%శీ% నాయక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైద్యుడు సుమంత్ రెడ్డి పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసిన మిల్స్ కాలనీ పోలీసులు నిందితులు డాక్టర్ భార్య ఫ్లోరా యూరియా ప్రియుడు శ్యామల ఏఆర్ కానిస్టేబుల్ రాజు ఈనెల 20న వరంగల్లో బట్టుపల్లిలో వెలుగు చూపిన ఘటన డాక్టర్ని హతమార్చేందుకు ప్రియుడు సామ్యూల్ తో కలిసి పథకం ప్రకారం హత్య హత్యనికి పాల్పడ్డ డాక్టర్ భార్య ఫ్లోరా యూరియా హత్య అత్యానికి కారణం డాక్టర్ భార్య ఫ్లోరా వివాహేతర సమందమే కారణమని హత్యయత్నం కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ మీడియా సమావేశంలో పాల్గొన్నవారు సీఐ వెంకటరత్నం ఎస్సై సురేష్ ఐపి పార్టీ స్వామి ఎండి వజీద్ బావు సింగ్ బిల్స్ కాలనీ పోలీస్ సిబ్బంది చిన్నగారి రాజు ఎస్కార్ట్ సిబ్బంది సదానందం కుమార్ స్వాతి చందు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చక్కృతండాలో తాగునీటి ఎద్దడి... నాలుగు రోజులుగా సరఫరా కానీ మిషన్ భగీరథ

**- అవస్థలు పడుతున్న తండావాసులు**

**- పట్టించుకోని అధికారులు**

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 27 నిజం చెబుతాం గూడూరు మండలంలోని చక్కతండా గ్రామపంచాయతీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొంది. నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంటావార్పు, కాలకృత్యాలు, స్నానాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూగ జీవాలు సైతం దాహానికి అల్లాడిపోతున్నాయి. దాదాపు 500కు పై బడి జనాభా కలిగిన తండాలో నీటి కోసం మిషన్ భగీరథపైనే ఆధారపడుతున్నారు. ఈ మిషన్ భగీరథ సరఫరాలో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడల్లా తండాలో నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. తాగునీటి కోసం మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో సమస్య తీవ్రమవుతోంది. గతంలో మిషన్ భగీరథ నీటి సరఫరా లేనప్పుడు చెరువులో తీసిన నల్లాల బావి నుంచి నీరు సరఫరా అయ్యేది. భగీరథ నీళ్లు వస్తుండడంతో ఆ పైపులైన్ ను నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. లిచిన్నపాటి సమస్య.. రోజుల తరబడి నీటి సరఫరా బంద్.భగీరథ నీటి సరఫరాలో చిన్నపాటి సమస్యకు రోజులు తరబడి నీటి సరఫరా బంద్ అవుతున్నది. తండాకు సరఫరా అయ్యే పైపులైన్ గేట్ వాల్ వద్ద చిన్నపాటి సమస్య తలెత్తగా వెంటనే మరమ్మతు చేయకపోవడంతో మూడ్రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నతాధికారులకు విషయం తెలిపినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో చేసేదేమి లేక గురువారం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. కానీ అది కూడా తాత్కాలిక ఉపశమనమే. 500కు పై బడిన జనాభాకు, వందలాది సంఖ్యలో ఉన్న జీవాలకు ఏ మూలన సరిపోని పరిస్థితి. నిరుపయోగంగా మిషన్ భగీరథ ట్యాంక్..ప్రతి ఇంటికి తాగునీరందంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఇంటికి నల్లాతో పాటు గ్రామానికి ఒక మిషన్ భగీరథ ట్యాంక్ ఏర్పాటు చేసింది. అయితే చక్కృతండాలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భగీరథ నీళ్ల ట్యాంక్ ప్రారంభించకుండానే నిరుపయోగంగా మారింది. అధికారులు భగీరథ ట్యాంక్ను నిర్మించారే కానీ.. దానికి పైపులైన్ వేయడం మరిచారు.. దీంతో ప్రస్తుతం ఆ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. ట్యాంక్కు పైపులైన్ కనెక్షన్ ఇస్తే కొంత వరకైనా నీటి ఎద్దడిని నివారించొచ్చని తండావాసులు భావిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పనిసరి..మిషన్



భగీరథ నీటి సరఫరాలో చిన్న సమస్య తలెత్తితే చాలు రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే సమస్య తీవ్రంగా ఉంటే మున్ముందు పరిస్థితి ఏంటని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తండాకు నల్లాల బావి నుంచి పైపులైన్ ను పునరుద్ధరించి మిషన్ భగీరథ పైపులైన్ కు లింక్ చేస్తే భగీరథ నీళ్లు సరఫరా కానప్పుడు వినియోగించుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు చర్యలు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27 (నిజం చెపుతాం)రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డి. ఒ .సి సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రారంభోత్సవాలకు శిలా ఫలకాల ఏర్పాటు, బహిరంగ సభకు కావలసిన ఏర్పాట్లను చర్చించారు.బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించారు.పారిశుధ్యం, తాగునీరు బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు.అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో, జిల్లాలో జరిగిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన – ప్రగతి బాట కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించనున్న నేపథ్యంలో మహిళా సమాఖ్య, మెప్మ మహిళలను సభాస్థలికి సురక్షితంగా తరలించి తిరిగి వారి ఇళ్లకు పంపించడానికి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. మండలాల వారీగా బస్సులు కేటాయించడం జరిగిందని,సభకు వచ్చే వారికి భోజనం, మంచినీరు, మజ్జిగ వంటి కనీస సౌకర్యాలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి సంచిత్ గంగ్వార్, యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ప్రభుత్వం విడుదల చెయ్యాలి

## - స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27 (నిజం చెపుతాం)నేడు వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ క%శీ%టెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 8,9 తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక నిధులను చెల్లించాల్సి ఉంటుంది మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లుల అలసత్వం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలలో వంటవారు దయానంద్ ముదిరాజ్ తో ఆవేదన వ్యక్తం చేశారు.పదహారు నెలలకు మూడు నెలల బిల్లులు వేసి సరి పెట్టారు మేము పిల్లలకు బోజనం ఎలా పెట్టాలి.బయట లక్షలో అప్పు తెచ్చి మరి విద్యార్థులకు తిండి పెడుతున్నము మా ఇబ్బందులు నాయకులకు , అధికారులకు చెప్పిన ప్రయోజనం లేదని ప్రతి ఒక్కరూ విద్యార్థులకు మంచి భోజనం అందించాలి చెప్పి వెళ్తారు కానీ ప్రభుత్వ%శీ% కేవలం బియ్యం మాత్రమే ఇచ్చి సరిపెడుతుంది .కూరగాయలు మిగతా సరుకులకు మేము అప్పులు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ%శీ% ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నాంమంటూనే బోజన బిల్లులు ఎక్కువ శాతం పెండింగ్ పెట్టడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా అందిస్తారని ఎందుకని ప్రశ్నించారు?అనంతరం విద్యార్థులతో పాఠశాల,కార్యక్రమాలపై ముచ్చటించారు.నూతన జిహెచ్ఎం భాద్యతలు తీసుకున్న తరువాత చాల మార్పులు వచ్చాయని ఉపాద్యాయులు పూర్తీ స్థాయి మాకు సహకరిస్తున్నారని క్రమశిక్షణ ప్రేరణ తరగతుల ద్వారా మోటివేట్ చేస్తున్నారని తెలిపారు

# వనపర్తిలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు

## - రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27(నిజం చెపుతాం)గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు. టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపాన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు. 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు. మార్చి 2 తేదీ నాడు రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివ్రుద్ధికి రూ.1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు,చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



తుంగతుర్తి ఫిబ్రవరి 27 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలుకు ఎటువంటి ఆవంచనియ ఘటన జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాన్ని సూర్యాపేట డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేశారు . మొత్తం 54 ఓటర్లు ఉండటంతో ఒక బూత్ను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 51 మంది ఓట్లు వేశారు దీనితో 94.45% ఓటింగ్ నమోదయింది. ఎన్నికల సరళని స్థానిక తహసిల్దార్ దయానంద్ పర్యవేక్షణ నిర్వహించారు. తుంగతుర్తి లో ఒకే ఇంటిలో తండ్రి హరికృష్ణ, కొడుకు హరీష్ అగ్నిహోత్రాలు ఇరువురు ఉపాధ్యాయ ఓట్లు వేయడం గమనార్హం.

# ఆడపిల్లలను చిన్న చూపు చూడకుండా మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాలి

## -ఇంచార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27(నిజం చెపుతాం) లింగ వివక్షత లేని సమాజం కోసం పోస్టర్స్ విడుదల.లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన.సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్ఠంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వనపర్తి డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు.గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనమంలో బేటి బచావో– బేటి పడావో పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని ఆశా వర్కర్స్ ,ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కు మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రంజిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్స్,ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని దానిని పెంచే విధంగా ప్రతి ఒక్కరూ అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అదే విధంగా జిల్లాలో కూడా 1000 మంది బాలులకు 888 మంది మాత్రమే బాలికల శాతం నమోదైనట్లు ఆయన పేర్కొ న్నారు. ఈనిష్పత్తి ఇదే విధంగా కొనసాగినట్లయితే భవిష్యత్లో బాలికల సంఖ్య పూర్తిగా తగ్గిపోయేప్రమాదం ఉందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కొంత మంది ఆర్ ఎంపి వైద్యులు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్లని నిర్ధారించడంతో తల్లిదండ్రులు భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం1994లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ( పిసి పి ఎన్ డిటి యాక్ట్ 94) తీసుకొచ్చిందన్నారు. దీనిని పటిష్ఠంగా అమలు చేయడంలో వైద్యులు, పోలీసులు, న్యాయవాదుల పాత్ర కీలకమైనది పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ ఎంపి వైద్యులపై, స్కానింగ్ సెంటర్లపై సరైన నిఘా లేకపో వడం వల్లే విచ్చలవిడిగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ బాలికల నిష్పత్తి పడిపోవడానికి కారణం అయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరమాల మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ వల్ల కలిగే సామాజిక ఆర్థిక ఆరోగ్యపరమైన నష్టాల గురించి చెబుతూ, అనేకసార్లు గర్భం ధరించడం, అబార్షన్ చేయించుకోవడం వల్ల స్త్రీ ఆరోగ్యం నష్టపోతుంది. సమాజంలో స్త్రీల జనాభ తగ్గడం లైంగిక సంబంధ నేరాల పెరుగుదలకు స్త్రీలపై హింస పెరుగుదలకు కారణం అవుతుంది. గర్భం కొనసాగించడం తల్లి శారీరకలేదా మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అవకాశం ఉంటుంది. అబార్షన్ అనేది ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రభుత్వ అనుమతించిన ఆసుపత్రిలో లేదా క్లినిక్కో మాత్రమే అబార్షన్ చేయవచ్చు.అర్హత ఉన్న డాక్టర్ మాత్రమే అబార్షన్ చేయవచ్చు .మంత్రసానులో, నర్సులు ,నకిలీ డాక్టర్లు, అబార్షన్ చేయడం నేరంమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా, డి సి పియు, వారి సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి,కె.సుధారాణి,షీ టీమ్ ఎస్సై, అంజద్, సూపర్డెంట్ అరుంధతి, సిడిపిఓస్, లక్ష్మమ్మ, బాలేశ్వరి, హజీరా,డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ, సిహెచ్ఓ, జ్యోతి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్, శ్రీ వాణి, సలోమి, డిసిపిఓ రాంబాబు,భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, షీ టీం, సిబ్బంది, శ్రీనివాస్, భరోసా సిబ్బంది,జిల్లా అంగన్వాడి సూపర్వైజర్, ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్వపల్లి లో ఘనంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవం



తుంగతుర్తి ఫిబ్రవరి 27 నిజం చెపుతాం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అర్వపల్లి చిన్న గుట్టపై ఉన్న శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణోత్సవం లో భాగంగా ఉత్సవ మూర్తులను మాజీ జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా ఉమా మహేశ్వర స్వామి దేవాలయం వరకు తీసుకువెళ్ళి,కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించిన దావుల మనీషా వీర ప్రసాద్ యాదవ్ దంపతులు,ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పులిచేర్ల స్నేహ ప్రభు దంపతులు. పాల్గొన్నారు

# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి జనసేన పోరాటం



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నమస్తే శేరిలింగంపల్లి" కార్యక్రమం ఐదవ రోజుకు చేరుకుంది. ఈ రోజు చందానగర్ హుడా కాలనీలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ, కాలనీలో రోడ్డు, డ్రైనేజీ, డంపింగ్ యార్డు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను మరియు స్థానిక ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. రోడ్డు పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ,రోడ్డు కుంగిపోవడం వల్ల స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని,ట్రాఫిక్ సమస్య పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే సంబంధిత అధికారులు దీనిపై స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. డంపింగ్ యార్డు, డ్రైనేజీ సమస్యలపై,కాలనీవాసులు దుర్వాసనతో జీవించాల్సిన పరిస్థితి నెలకొనిందని,పలు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,వీటి పరిష్కారం కోసం జిహెచ్ఎంసి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ ప్రజల సమస్యలపై పోరాడి, వాటికి పరిష్కారం సాధించే వరకు వెనుకడుగు వేయము అని అన్నారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాసరావు, చందానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాల ఏడుకొండలు, రామ రాహుల్, చౌడిచెట్టి శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సీసా వెంకటేష్ గౌడ్ 30 పెళ్లిరోజు వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం)సర్దార్ సర్వాయి పాపన్న సేన గజ్జెల ల సత్యరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్ 30 వ పెళ్లిరోజు వేడుకలు ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పాపన్న సేన నాయకులు సీసా వెంకటేష్ గౌడ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయజెసి కేక్ కట్ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాపన్న సేన నాయకులు ఘనగాని అంజయ్య గౌడ్, మొరిగాడి ఉపేందర్ గౌడ్ బూత్కూరి నవీన్ గౌడ్ కొయ్యడ ప్రసాద్ గౌడ్ రమేష్ గౌడ్ హరి రాజు రవీందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి

## - షాద్ నగర్ పట్టణ ముస్లిం ప్రముఖులు నాయకులు

## - మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతి పత్రం




షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 27 మార్చు ఒకటి నుండి ప్రారంభం కాబోయే ముస్లిం ప్రజల రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు సంబంధిత శాఖ కృషి చేసే విధంగా సహకరించాలని పట్టణ ముస్లిం ప్రముఖులు నాయకులు స్థానిక కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం,సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, అలీం, కబీర్, జాఫర్ తదితరులు మున్సిపల్ కమిషనర్ ను గురువారం స్వయంగా కలుసుకొని రంజాన్ మాసం సందర్భంగా జన్మదిన శాఖ ఏర్పాట్ల గురించి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. నెలరోజులపాటు ఉపవాస దీక్షల సందర్భంగా మంచినీరు, వీధుల్లో విద్యుత్తు దీపాలు ఆయా ముస్లిం బస్తీలలో రోడ్ల పారిశుధ్యం తదితర అంశాలను కమిషనర్ తో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు..

# హర్షం వ్యక్తం చేస్తున్న వివేకానంద కాలనీ వాశులు



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి పి(బ్రవరి 27 (నిజం చెపుతాం ) నీటి గుంటలా మారిన వివేకానంద కాలనీ వీధి రోడ్డు గురుంచి ఈ నెల నిజం లో వచ్చిన వార్తకు మరియు కాలనీ వాసుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించి వీధిలో సి సి రోడ్డు పనులు ప్రారంభించిన స్థానిక ఎం ఎల్ ఏ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి కి కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గురువారం నాడు అర్ధంతరంగా ఆగినవీధి రోడ్డులో సి సి పనులు పూర్తిచేసినందుకు కాలనీ వాశులతోపాటు పెద్దలు.సతీష్ సెట్కార్. మధుసుధన్ రెడ్డి. డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు

# ఇనాయా ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం)ఇనాయ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్ లో పేద ముస్లిం వికలాంగులకు వితంతులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం లకు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్ సయ్యద్ అభిబ్ సయ్యద్ అఫ్సర్ మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జావలిన్ త్రో లో బంగారు పతకం సాధించిన విద్యార్థికి కలెక్టర్ సన్మానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 ( నిజం న్యూస్)క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో బంగారు పథకాలు సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ క్రీడాకారులకు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన జాతీయ 16వ బాలుర యూత్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ రాష్ట్ర మీట్ జావలిన్ త్రోలో సందీప్ బంగారు పతకం సాధించిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తన చాంబర్లో విద్యార్థికి సన్మానించారు. అలాగే హై జంప్ లో ప్రవీణ్ మూడవ స్థానం, తెలంగాణ చత్రపతి శివాజీ కేసరిలో రెజ్లింగ్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన నాగలక్ష్మీనీ జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శెట్టి వెంకటేష్ ,కోచ్ హారిక, శ్రీనివాస్, పిడి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం) బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ జరగాలి.దీనికి హైదరాబాద్ నాంది పలకాలి. దీనికి మా ఎంపీలు అందరం మద్దతుగా ఉంటాం. బిఎస్ఎన్ఎల్ గొప్ప సంస్థగా ఎదగడానికి కావాల్సిన ప్రణాళిక రూపొందించండి. బిఎస్ఎన్ఎల్ సుప్రీం అనేభావన రావాలి. తాడు బొంగరం లేని సంస్థలు ఎదుగుతున్నప్పుడు, ఇన్ని ఆస్తులు ఉండి.. ఇంతమంది మాన్ పవర్ ఉన్నప్పుడు మనం ఎందుకు ఎదగడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలు బాగుపడాలి అనేది మోదీ ఆలోచన. ఎలక్ట్రానిక్ యుగంలో ఉన్నాం.గవర్నమెంట్ పాలసీలు ఎలా ఉన్నా మీ ఇన్నోవేషన్, కమిట్మెంట్, ప్రయత్నం ఉండాలి. అది ఉంటే మీకు ప్రభుత్వం తోడుగా ఉంటుంది. యువత పాన్ డబ్బాల దగ్గర, చౌరస్తాల దగ్గర నిర్వీర్యం కాకుండా చూడాల్సిన బాధ్యత మనమీద ఉంది. బిఎస్ఎన్ఎల్ లాభనష్టాల కోసం పనిచేసే సంస్థ కాదు. సర్వీస్ అందించే సంస్థ. ఈ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలకు ప్రోత్సాహం వహిస్తుంది. హైదరాబాద్ పెద్దన్న పాత్ర పోషించాలి.మమ్ముల్ని వాడుకోండి.

# చిల్కానగర్ సేవ్ ద టైగర్స్ టీం కి రన్నరప్ ట్రాఫి,టీం కెప్టెన్ శ్యామ్







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం)కుషాయిగూడ వాలీబాల్ గ్రౌండ్ లో ఎస్వీఆర్ ( ఎస్ వి ఆర్ ) కప్ క్రికెట్ టోర్నమెంట్ రన్నరప్ గా చిల్కాగర్ సేవ్ ద టైగర్ టీం,మహాశివరాత్రి జాగరణ లో భాగంగా ప్రతి సంవత్సరం సింగిరెడ్డి వికాస్ రెడ్డి ,(ఎస్వీఆర్) ఆధ్వర్యంలో కుషాయిగూడ వాలీబాల్ గ్రౌండ్ పద్మావతి కాలనీ వెంకటేశ్వర టెంపుల్ ఆపోజిట్ లో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ లో ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ కు చెందిన సేవ్ ద టైగర్స్ టీం కెప్టెన్ కొల్లూరి శ్యామ్ వారి టీం రెండవ స్థానం రన్నరపుగా %=ా% 30,000/- గెలుపొందడం జరిగింది. గెలుపొందిన టీం సేవ్ ద టైగర్స్ కు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్ అభినందిస్తూ అనంతరం గెలుపొందిన టీం సభ్యులతో ట్రాఫి తో గ్రూప్ ఫోటో దిగడం జరిగింది ఈకార్యక్రమంలో నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్, కొల్లూరి శ్యామ్ టీం సభ్యులు ఎండ్ గౌస్, తిరుపతి, శ్యామ్, రాకేష్, రవి, మస్తాన్, భాను, వాసు ,ప్రసాద్ ప్రవీణ్, మొదలగువారు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లంబర్తి తో భేటీ అయిన స్టాండింగ్

**- కౌన్సిల్ మెంబర్ మరియు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం)చర్లపల్లి డివిజన్లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిధుల కోసం కమిషనర్ తో సమావేశమై సమీక్ష నిర్వహించిన కార్పొరేటర్ సాంక్షన్ అయ్యి పెండింగ్ లో ఉన్న చర్లపల్లి గ్రేవీ యాడ్, వివిధ కాలనీలలోని సిసి రోడ్లు,పోల్స లైట్స్,బాక్స్ డ్రైన్ పనులు యు బి డి పెండింగ్ వర్క్స్,ఎస్ ఎన్ డి పి వర్క్స్,యు జి డి సాంక్షన్,సిఆర్ఎంపీ రోడ్స్.వివిధ అంశాలపై చర్చించి చర్లపల్లి డివిజన్ కి కావాల్సిన నిధులు సాంక్షన్ ఇవ్వాలని కోరిన స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్. కమిషనర్ స్పందిస్తూ త్వరలోనే ఎమర్జెన్సీ వర్క్స్ పెండింగ పనులన్నింటికీ నిధులు కేటాయిస్తానని తెలియజేశారు.

# ఆర్టీసీ డిఎంకు ఏబీవీపీ నాయకుల వినతి పత్రం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 ( నిజం న్యూస్) ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీ పైనే ఆధారపడి చదువుకునేందుకు వస్తున్న బీద, మధ్యతరగతి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అవసరానికి తగ్గట్టు బస్సు సర్వీసులను నడిపించి సహకరించాలని ఏబీవీపీ... కోరారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య కు ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగలు, ముఖ్య నాయకుల పర్యటనలు, వివాహాది శుభకార్యాల పేరుతో విద్యార్థుల బస్సులను ఇతర రూట్ లకు మళ్లించడం సరికాదని కోరారు. శివరాత్రి సందర్భంగా బస్సులను శ్రీశైలం కు పంపిన వాటి స్థానంలో విద్యార్థుల కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. చాలా రూట్లో విద్యార్థులకు తగినన్ని బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వివిధ గ్రామాలకు సమయపాలనకు బస్సులు రాక ఆలస్యంగా పాఠశాలలకు వెళ్లి తరగతులు కోల్పోతున్నారని, మరోపక్క సాయంత్రం ఇంటికి వెళ్లడానికి ఆలస్యమై చిన్న పిల్లలు, బాలికలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. విద్యార్థుల బస్సులను దారి మళ్లించకుండా రెగ్యులర్ రూట్ లోనే ఆయా బస్సులను తిప్పే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ ఇంతియాజ్ చరణ్ రెడ్డి పాల్గొనడం జరిగింది

# శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం నుండి శివపార్వతుల పల్లకిలో ఊరేగింపు,అన్న ప్రసాద వితరణ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం)ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో రాత్రి జరిగిన శివపార్వతుల కళ్యాణ మూర్తులను ఉప్పల్ పూర వీదులలో పల్లకి లో ఊరేగించి, అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయంలో సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి,ఈశ్వర్,శ్రీను,మధు,విజయ్,పల్లెర్ల గోపి,చిరంజీవి,చోల్లేటి పురుషోత్తం, శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,మహంకాళి నరసింహ ముదిరాజ్,శమిర్ పేట హనుమంతు రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,పి.రామేశ్,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావు,మామిల్ల బాల్ రాజు,సురేష్, కుమ్మరి నర్సింగ్, శ్రీనివాస్,మల్లేశ్,మహేష్,సంతోష్,సాయి,శివ,ఉపేందర్,గౌతమ్,ప్రశాంత్,నవిన్ గౌడ్,శ్రీకాంత్ చారి, పాపయ్య ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 27 ( నిజం చెబుతాం ) ఉప్పల్ హెచ్ఎండిఎ లేఔట్ భాగయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి అశేష భక్తజనంతో అభిషేకము అలంకరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, సాయంత్రం ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన శివపార్వతుల కల్యాణోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా తిలకించారు,ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ కన్నయ్య పంతులు భక్తులకు అక్షంతలు ఆశీర్వాదంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం భక్తులు శివరాత్రి ఉపవాస దీక్షలను కొనసాగిస్తూ జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# మహిళా సంఘాలు బలోపేతం కావాలి...

**- మహిళ సంఘాలు పొదుపు అలవర్చుకొని సంఘాలను విస్తరించుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 ( నిజం న్యూస్)పొదుపు సంఘాలు కాపాడుకుంటే బ్యాంకు రుణాలు చెల్లించడం తోపాటు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం సింగారం కూడలి దగ్గర ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జిల్లా గ్రామీణంభిరుద్ధి సంస్థ సెర్ప్ నారాయణపేట జిల్లా మహిళా సంఘాల సిఆర్పి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సంఘాలు పొదుపు అలవర్చుకొని సంఘాలను విస్తరించుకోవాలన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాలు బలోపేతం కావాలని తెలిపారు. భూత్పూర్ గ్రామ సంఘంలో 16 సంవత్సరాలుగా శకుంతల పనిచేస్తూ కూడా పనిచేసే పొదుపు కట్టిస్తున్నదని తెలిపారు. బయట వ్యక్తులకు ఐదు రూపాయలు వడ్డీకి డబ్బులు ఇస్తూ సంఘాన్ని అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. సిఆర్పిలు కొత్త సంఘాలను తయారు చేయాలన్నారు.ప్రతి ఒక్కరికి ఐదు సంఘాలు బాధ్యత ఉంటుందని క్యాలెండర్ ప్రకారం నడుచుకోవాలన్నారు. కర్ణాటక శివారు గ్రామాలైన గురజాలలో భాషా సమస్య ఉందని సంఘాలు బాగా నడిపిన రికార్డులు రాయలేని పరిస్థితిలో ఉంటారని సిఆర్పిలు కలెక్టర్ కు తెలిపారు. సిఆర్పిలు బుక్ కీపర్లు తెలుగులో రాయించడానికి తగిన తర్ఫీదు ఇవ్వాలన్నారు. పొదుపు చేస్తారు కానీ రాయడం రాదని వారికి తెలుగు పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిఆర్పిలపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి గ్రామ సంఘంలో ఒక రూపాయి కూడా లేదని అట్టి వాటిపై పరిశీలించాలన్నారు. మరో సిఆర్పి బాబమ్మ మాట్లాడుతూ భాష సమస్య ఉందనీ అట్టి సమస్యను అధిగమిస్తామని తెలిపారు. ఇంకా అనేక సమస్యలపై సీఆర్పీలు వారి సమస్యలు వివరించారు. ఈ సమావేశంలో డి. ఆర్. డి. ఓ. మొఘలాప్ప,అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలలో నర్సరీలను తనిఖీ చేసిన ఎంపీడీవో

## -నర్సరీలలో నాటిన విత్తనాలు సరిగ్గా మొలకెత్తకపోవటం పట్ల పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్స్ శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య సూచించారు



ఊర్కొండ న్యూస్ 27 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను సందర్శించి నర్సరీలలో నాటిన విత్తనాలు సరిగ్గా మొలకెత్తకపోవటం పట్ల పంచాయతీ కార్యదర్శులు గానీ, ఫీల్డ్ అసిస్టెంట్స్ గానీ శ్రద్ధ చూపటం లేదని, ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి, వ్యకం చేయడం జరిగింది. ఇప్పపహాడ్ నర్సరీ పూర్తిగా గడ్డితో నిండిపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి రేపటి వరకు మొత్తం గడ్డిని తొలగించుటకు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించడం జరిగింది. అలాగే గ్రామంలో పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయించుటకు ఆదేశించనైనది. ఈ సందర్భనలో లక్ష్మణ్, ఎంపీఓ, నర్సింహా, ఎపీఓ, పద్మ, పంచాయతీ కార్యదర్శి, నర్సిములు, కృష్ణయ్య, %ఖీూం%, పాల్గొన్నారు. ఎంపీడీఓ ఊర్కొండ.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



లోకేశ్వరం,ఫిబ్రవరి 27 (నిజం చెబుతాం ) లోకేశ్వర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ మరియు పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ లోకేశ్వరం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కార్యకర్తలతో కలిసి పోలింగ్ వివరాలను తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 88 శాతం మరియు పట్టాభద్రుల ఎమ్మెల్సీ కి 71 శాతం పోలింగ్ వినియోగించు కున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుబీర్ మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు పట్టభద్రులు



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, ఫిబ్రవరి 27( నిజం చెపుతాం )కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఈ రోజు కుబీర్ మండలంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, విశ్రాంత ఉపాధ్యాయులు ప్యాట లక్ష్మణ్, న్యాయవాది ప్రవీణ్, ధర్మ కిరణ్, పర్వత్వార్ శివరాం, సూది గంగాధర్, కందూరు శ్రీనివాస్ మండలంలోని పలువురు పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

# పెద్ద మాడ్గుల శివాలయంలో ప్రత్యేక పూజలు



మాడ్గుల, ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద మాడ్గులలో కొలువైన పవిత్ర స్వయంభు శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి,శివాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మా రెడ్డి దంపతులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సూదిని రామిరెడ్డి శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని కుటుంబ వ్యవస్థ బలపడుతుందని అన్నారు.గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రజల సహకారం మరువలేనిదని ఆయన అన్నారు.పురప్రముఖుల,దాతల సహకారాన్ని కొనియాడారు.ఉత్సవ దాతలు సూదిని పద్మా రెడ్డి కళ్యాణ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు మనోహర్ రెడ్డి,ఆలంపల్లి సురేష్,బత్తుల శ్రీనివాస్ రెడ్డి, స్వామివారి పండ్లు పలహారాలు డి. రాములు,మనోహర్ రెడ్డి,లైటింగ్ కే శ్రీనివాస్ త్రాగునీరు,కే యాదయ్య,పూలు డెకరేషన్ఆర్ దామోదర్ రెడ్డి,వి శ్రీకాంత్, టెంట్లు ఎల్ఈడి స్క్రీన్స్ సూదిని శరత్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,వెంకటరమణ శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పుర ప్రముఖుల దాతల సహకారానికి ఆలయ కమిటీ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళ్ళు భూపాల్ రెడ్డి,బొజ్జ మధుకర్ రెడ్డి, జెల్లాల రమేష్ యాదవ్, జక్కుల మల్లేష్,రవీందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,మసున విష్ణు, బత్తుల పర్వత్ రెడ్డి,మాడ్గుల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,పబ్బు శ్రీనివాస్, దేవాలయ భక్త బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి గ్రామంలో శివ పార్వతుల కళ్యాణం రథోత్సవం

## -కనుల పండుగగా శివరాత్రి వేడుకలు కళ్యాణం రథోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 27 నిజం చెపుదాం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెవల్లి గ్రామంలో ప్రతి యేట రాత్రి అంతా జాగరణ లతో పాటు శివ పార్వతుల కళ్యాణం చేసిన పొద్దున రథోత్సవం చెయ్యడం అనవతి ఆ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు .ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఒక భక్తి వతరణంలో గ్రామ ప్రజలు అందరూ ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా శివ పార్వతుల కళ్యాణం రథోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వర్తించడం చాలా సంతోషం కలిగించింది అని అన్నారు ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలె భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు మరియు ఈ ప్రాంతం అంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలి అని ఆయన ఆ పరమా శివుని మొక్కుకున్నారు అదే సమయంలో గ్రామానికి చెందిన యువకులు ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం యువకులు అంతా కూడా మంచి అలవాట్లు అలవరచుకోవాలి అదేవిధంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ గారిని మరియు స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలి అని అన్నారు శివాజీ విగ్రహ ఏర్పాటుకు 50.వేల రూపాయలతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారుకార్యక్రమంలో ఆయనతో పాటు పాలమూరు కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి ఓర్సు ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి పరశు రాములు మల్లేష్ యాదవ్ అర్జున్ రెడ్డి భద్రయ్య సునీత శివుడు బూత్ అధ్యక్షుడు అశోక్ రమేష్ శివనాథ్ శివ రెడ్డి అరుణ్ రెడ్డి దినేష్ బాలు మరియు గ్రామ పెద్దలు సాంబ శివుడు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్న డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు




నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం నిర్మల్ నియోజకవర్గ మామడ మండలంలో పోలింగ్ బూత్ లో ఓటు వేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు .మామడ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ ని సందర్శించి వారికి పలు సూచనలు చేసి పట్టభద్రులు అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, మొహమ్మద్ రఫీ,సమ వికాస్,తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,లింగారెడ్డి,బాపయ్య ,పడా ల శ్రీనివాస్ ,నర్సారెడ్డి , ,సల్కం శేఖర్,,గ్రాడ్యువేట్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న తాజా మాజీ మంత్రి అల్లోల్ల



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం ) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని అర్బన్ ఎంపీడీఓ కార్యాలయం లోని ఎన్నికల కేంద్రం లో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయనతో పాటు తాజా మాజీ కౌన్సిలర్ తౌహీద్ ఉద్దీన్, కాంగ్రెస్ నాయకులు నాలం శ్రీనివాస్, ధర్మాజీ రాజేందర్, పాకాల, మేడారం ప్రదీప్ శ్రీకాంత్ యాదవ్, విజయ్, శ్రీధర్, సాయికృష్ణ, గజేందర్, పాకాల రాంచేందర్, అనుముల భాస్కర్,రవి, రమేష్ ఉన్నారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదరించాలని కోరారు. ఓటు హక్కు ఉన్నవారంతా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

# ముసిరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ మోటార్ బహుకరించిన డా. కొప్పుల విజయ్ కుమార్






ముషీరాబాద్ ఫిబ్రవరి27 గురువారం( నిజం చెప్పుతాం న్యూస్ )ముషీరాబాద్: ముసిరాబాద్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ "డా. కొప్పుల విజయ్ కుమార్" వాటర్ మోటార్ దానం చేశారు. నవభారత, వనితా భారత్ లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27 న ప్రపంచ ఎన్జిఓ డే సందర్భంగా డా. కొప్పుల విజయ్ కుమార్ ( న్యాయవాది ) బహూకరించిన నూతన వాటర్ మోటార్ ను ప్రముఖ సైకాలాజిస్ట్, హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్, జి. క్రిష్ణవేణి, ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ సహకారంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఆ విషయం కొప్పుల విజయ్ కుమార్ గారికి తెలుపగ వెంటనే ఆయన స్పందించి మోటార్ ఏర్పాటుకు సహకారం అందించి, నీటి సౌకర్యం కల్పించి సిబ్బందికి ఉన్న సమస్యలు పరిష్కారం చేశారన్నారు. మానవత్వంతో డా. కొప్పుల విజయ్ కుమార్ గారు చేసిన సహాయానికి హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్, సిబ్బంది అందరూ మోటార్ ఏర్పాటు చేసి, నీటి సమస్యలు లేకుండా సమస్యలు పరిష్కారం చేసిన డా. కొప్పుల విజయ్ కుమార్ కు వీడియో కాల్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్, లయన్స్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలి

## డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి



షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 27 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు గ్రామాలలో, వార్డులలో ప్రతి ఒక్కరూ అందరికీ అవగాహన కల్పించాలని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి పిలుపు నిచ్చారు. గురువారం షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య అధికారులకు, హెల్త్ సూపర్వైజర్లకు, డీఈఓ లకు ఏఎన్ఎం లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క అచీవ్మెంట్ గురించి తెలియచేశారు. అనంతరం గర్భవతులను ఎర్లీగా గుర్తించి త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. ప్రతి గర్భవతిని ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, ప్రతి గర్భవతికి ఈడిడి డేటు ( కాన్పు తేదీ ) తెలియజేయాలని సూచించారు. 2సంవత్సరములోని పిల్లలందరికీ వ్యాక్సిన్ లను తప్పకుండా వేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. గ్రామాలలోని 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి బి.పి, షుగర్ పరీక్షలను చేయాలని వైద్యాధికారులకు తెలియజేశారు. బి.పి, షుగర్ పేషెంట్లకు ప్రతినెల మందులను అందజేయాలని ఏఎన్ఎం లకు చెప్పారు. ఈసంజీవిని, ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీఈఓ లకు తెలియజేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు నెలవారీగా రిపోర్టులను వెంటనే జిల్లాకు పంపవాలని తెలియజేశారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు ఏఎన్ఎం లకు వడదెబ్బ గురించి సూచనలు సలహాలు అందించారు.

# కాశి విశ్వేశ్వర దేవాలయంలో పరమ శివుని పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీకాంత్





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 ( నిజం చెపుతాం ) : – మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీలో గల కాశి విశ్వేశ్వర దేవాలయంలో స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, పరమేశ్వరునికి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అభిషేకం చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూమహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం. శివుడికి అత్యంత ఇష్టమైన రోజు అని శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో , జాగారం తో వేడుక చేసుకుంటారు. ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివరాత్రి రోజు అని, ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి.ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ..మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ముదిరాజ్, ముజాఫర్ అహ్మద్ నగర్ కాలనీ వాసులు వాటర్ రాజు, నరసింహ గౌడ్,సంతోష్, మల్లేశం,ప్రభు, నర్సింలు, బాబ్జీ, మహేష్, మూర్తి, గణేష్, శ్రీనివాస్, సంగమేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం : నేడు జరుగుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల మరియు పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను వేగవంతం చేయాలి



అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కెనాల్ పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ పనులను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటిని పంపుల ద్వారా తరలింపు చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ చేపట్టామని, జిల్లాలో మొత్తం 2022 మంది ఓటర్లకు గాను 1859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇందులో పురుషులు ఓటర్లు 973 మరియు మహిళా ఓటర్లు 886 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 91.94% గా నమోదయిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ రిసెప్షన్ సెంటర్ కి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కేంద్రంలో విజయవంతంగా పోలింగ్



**- 100% పోలింగ్ నమోదు**

బోనకల్, ఫిబ్రవరి 27, నిజం చెపుతా%శీ%:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టీచర్ ఎమ్మెల్సీ ఓట్లు ఉదయం 8 గంటలకి ప్రారంభమయ్యాయి,పోలింగ్ బూత్ నెంబర్ 100 లో34 మంది ఓటర్లు ఉండగా, సాయంత్రం నాలుగు గంటల లోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,అందులో 16 మంది పురుష ఓటర్లు,18 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 100% మండల కేంద్రంలో విజయవంతంగా పోలింగ్ ముగిసిందనీ అధికారులు తెలిపారు. ఉదయం నుంచే పలు ప్రాంతాల నుంచి ఓటర్లు ఆసక్తిగా ఓటింగ్ లో పాల్గొన్నారు.మండల ప్రత్యేక అధికారి,కడారి విజయభాస్కర్ రెడ్డి,తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎస్సై కడగండ్ల మధుబాబు, ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేశారు,పోలింగ్ కేంద్రం వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.

# పచ్చని చెట్టుకు గొడ్డలి వేటు...

**- చెట్లు నరకడంపై గ్రామస్తుల ఆగ్రహం**
**- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కార్యదర్శి రాజు**





కల్లూరు ఫిబ్రవరి 27(నిజం న్యూస్)ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో గ్రామాల్లో పట్నాలలో పల్లె ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటుంది అయితే కొందరు అక్రమార్కులు స్వార్థపూరితమైన ఆలోచనలతో ఉన్న చెట్లని నరకడం తీవ్ర ఆగ్రహానికి లోను చేస్తుంది ఏకంగా ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలా జరగటం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఇది గ్రామమేన ఎవడికి ఇష్టం వచ్చినట్లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని అడిగే నాధుడు లేడనా అనే చర్చ గ్రామంలో మొదలైంది ఆ ఊరే

**పేరువంచ గ్రామం ఆ వివరాలు ఒకసారి పరిశీలిద్దాం...!**

ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలో పేరువంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు కొందరు 30 సంవత్సరాల పెద్ద చెట్లను నరికి ఎత్తుకుపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో మొక్కలు నాటిస్తుంటే ఉన్న మొక్కలు నరకటం ఏమిటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర రవీందర్ రెడ్డి మెంతుల అనిల్ ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏ సభలు సమావేశంలు పెట్టుకున్న చక్కటి నీడ నిచ్చే చెట్లు ఉండటం చాలా సంతోషం.కాసులకు కక్కుర్తి పడి ఆ సంతోషం వద్దనుకున్నారు ప్రబుద్ధులు. ఏకంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోనే మొక్కలు నరకడం పై గ్రామస్తులందరూ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైతే చెట్లలను నరికారో దాని వెనుకున్న సూత్రధారులు ఎంతటి వారైనా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఎందుకు నరకాల్సి వచ్చింది ఎవరి ప్రమేయంతో నరికారు దీని వెనక ఎవరున్నారు అన్న దానిపై గ్రామస్తులు ఆరాతీస్తున్నారు. నడి ఊర్లో పట్టపగలే గ్రామపంచాయతీలో ఇట్లాంటి దారుణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ఏమైనా చేయటానికి వెనకాడరని దీన్ని మొగ్గలోనే తుంచి వేయాలని ఆలోచనతో గ్రామస్తులు అందరూ కూడా నడుం బిగించినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడు ఇలాంటివి జరగలేదు దీనికి అడ్డుకట్ట వేయకపోతే అడ్డు అదుపు లేకుండా కొత్త సాంప్రదాయానికి తెర తీసే అవకాశం ఉందని తీవ్రంగా మండిపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఒకరు ముగ్గు వెంకటాపురం నకు చెందిన వారని ఒకరు ముత్తగూడెం నకు చెందిన వ్యక్తి చెట్లను నరికినట్లు తెలిపారు. అయితే వీరు ఎవరు చెప్పితే నరికారో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తే నిజ నిజాలు బయటపడే అవకాశం ఉన్నట్టు గ్రామస్తులు చెప్పారు.

**గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు ను**

**వివరణ కోరగా...**

గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో చెట్లు యొక్క కొమ్మలు రామాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి,గంగుల సీతారావమ్మ ఇంటి పైకి వెళ్ళిన కొమ్మలను తొలగించాలని వారు దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ నెల 20న మా సిబ్బందితో దగ్గర ఉండి అడ్డుగా వచ్చిన కొమ్మలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈనెల 21వ తేదీన నేను సెలవులో ఉండగా మాకు తెలియకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికి వాటిని ఎత్తుకెళ్లినారు. మరుసటి రోజు నేను ఆఫీసుకు వచ్చి చూడగా చెట్లు పూర్తిగా తొలగించబడిన విషయం మా సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విషయంపై ఎంపీడీవో కు సమాచారం ఇవ్వడంతో వారి ఆదేశాలతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈ 22 న ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరానని అన్నారు.

# శ్రీ చైతన్య లో ఫ్యామిలీ బూమ్ ప్రోగ్రాం

**ప్రిన్సిపల్ యుగంధర్**
**డీన్ భాస్కర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 27( నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లార%శీ% శ్రీ చైతన్య పాఠశాల లో గురు వారం ఫ్యామిలీ బూమ్ నిర్వహి చారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యుగంధర్ మాట్లాడుతూ ప్రస్తుత ఉన్న పరిస్థితుల వల్ల సమాజంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయని తల్లిదండ్రులు పిల్లల్ని ఎంతో కష్టపడి పెంచి పెద్దవారిని చేసి వారు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తే పెద్దవారు అయిన తర్వాత పిల్లలు తల్లిదండ్రులను ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పిస్తున్నారని కనీసం రోజుకు ఒక్క నిమిషం కూడా తల్లిదండ్రులతో మాట్లాడే తీరిక పిల్లల్లో ఉండడం లేదని చిన్ననాటి నుండి పిల్లల్లో తల్లిదండ్రుల మీద గౌరవభక్తి భావాలను ప్రేమానురాగాలను పెంపొందించడమే ఈ మా కార్యక్రమానికి గల ఉద్దేశమని తెలియజేశారు తల్లిదండ్రుల యొక్క గొప్పతనాన్ని తెలియజేసి ప్రతి పిల్లవాడుతో తన తల్లిదండ్రుల గురించి మాట్లాడించి తల్లిదండ్రుల యొక్క పాదాలకి నమస్కారము చేసి దీవెనలు పొందేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విజ్ఞాన కాంతిపుంజం సి.వి.రామన్..

ప్రాయోగిక విజ్ఞానం కేవలం తమకే సాధ్యమని యూరోప్ దేశాలు విర్రవీగుతున్న దశలో బ్రిటీష్ ఇండియాలోని ఒక భారతీయుడు, ఏ అవకాశాలు లేని ఒక మారుమూల గ్రామంలో పుట్టినవాడు, నెలకు పది రూపాయల జీతంతో జీవితం వెళ్ళబోస్తున్న ఒక కాలేజి ట్యూటర్ కుమారుడు స్వయంశక్తితో కాకలుతీరిన శాస్త్రజ్ఞుడిగా తయారై, నోబెల్ బహుమతి సాధించి, దేశంలో అనేక పరిశోధనా సంస్థలు స్థాపించి, సర్వస్వం దేశానికి అర్పించగలగడం కేవలం చంద్రశేఖర్ వెంకట రామన్ వంటి అద్భుత వ్యక్తులకు మాత్రమే సాధ్యపడుతుంది. తమిళనాడులో తిరుచునాపల్లి సమీపంలో 1888 నవంబర్ 7న పుట్టిన సి.వి.రామన్ కుటుంబం అతని బాల్యంలో విశాఖపట్నానికి చేరింది. రామన్ చదువుకునే పాఠశాల సముద్ర తీరాన ఉండేది. తరగతి గదిలోంచి చూస్తే, లేచి పడే సముద్ర కెరటాలు కనిపిస్తూ ఉండేవి. బాల్యంలో రామన్ సముద్రాన్ని తదేకంగా చూస్తూ ఉండేవాడు. అలా సి.వి.రామన్ బాల్య దశలో విశాఖ సముద్రం ఎంతగానో ప్రభావితం చేసింది.సి.వి. రామన్ తన పదకొండవ యేట మెట్రిక్యులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. అప్పుడక్కడ పనిచేసే యూరోపియన్ ప్రొఫెసర్లంతా ఈ కుర్రవాడు పొరపాటున తమ క్లాసుకు వచ్చాడేమోనని భావించేవారు. ఆ తర్వాత ఆయన తన పద్దెనిమిదోయేట లండన్ నుండి వెలువడే 'ద ఫిలసాఫికల్ మేగజైన్' (1906)లో పరిశోధనా పత్రాలు ప్రచురించాడు. అప్పటికి ఆయన పి.జి (యం.ఎ) విద్యార్థి. తనకు ఇష్టమైన భౌతిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ, వెలుగు కిరణాల్ని కొలుస్తూ ఉండేవాడు. ప్రొఫెసర్ ఆర్.ఎన్. జోన్స్ రామన్ ప్రశ్నలకు సమాధానాలివ్వలేక –నేచర్, ఫిలసాఫికల్ మేగజైన్ వంటి పత్రికలకు రామన్‌తో వ్యాసాలు రాయించి పంపిస్తూ ఉండేవాడు. ఒక రకంగా తొలి దశలో రామన్‌కు ఆయన 'గైడ్'గా ఉపయోగపడ్డాడురామన్‌ది మామూలు కుటుంబం. ఉద్యోగం చేయడం తప్పనిసరైన పరిస్థితి. బ్రిటీష్ గవర్నమెంట్ వారి ఫెనాన్స్ సర్వీసులో చేరాడు. పెద్ద జీతం, బంగళా వంటివి అమిరాయి. అప్పుడే లోకసుందరి అమ్మాళ్‌తో వివాహమైంది. 1907లో రామన్ ఉద్యోగం కలకత్తాకు మారింది. అక్కడికి చేరుకున్న మొదటి వారంలోనే ఆయన ట్రామ్‌లో ప్రయాణిస్తూ బౌ బజార్ స్ట్రీట్‌లో ఒక బోర్డు (ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్) చూశాడు. ఆ సాయంత్రమే అక్కడికి వెళ్ళి వివరాలు తెలుసుకున్నాడు %–% డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ 1876లో ఆ అసోసియేషన్ స్థాపించి, భారతీయ శాస్త్రవేత్తలు జాతీయాభిమానంతో దేశంలోనే పరిశోధనలు సాగించాలన్న మహదాశయాన్ని ప్రచారం చేస్తున్నాడు. ఆ విషయం తెలుసుకుని సి.వి. రామన్ వెంటనే అందులో చేరిపోయాడు. అంతేకాదు, నోబెల్ బహుమతికి అర్హత సంపాదించగలిగే స్థాయి పరిశోధనలు కొన్నేళ్లలోనే అక్కడ చేయగలిగాడు. ఒకవైపు ఆర్థిక శాఖలో ఉద్యోగం చేస్తూ, మరోవైపు భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేయడం ఎంత కష్టం? క్రమశిక్షణ, పట్టుదల, దీక్ష, అన్నీ రామన్‌కు ఉన్నాయి గనకనే %–% ఇతరులకు అసాధ్యమనిపించినవి సాధ్యమేనని ఆయన రుజువు చేసి చూపాడు.ఒక దశలో టైగర్ ఆఫ్ బెంగాల్ అశు తోష్ ముఖర్జీ కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, బ్రిటీష్ ప్రభుత్వంతో మధ్యవర్తిత్వం నెరపి, పరిశోధనల నిమిత్తం సి.వి.రామన్‌కు రెండేళ్ల సెలవు ఇవ్వాల్సిందిగా కోరాడు. ఈ భారతీయుడి పరిశోధనలపై బ్రిటీష్ ప్రభుత్వానికి నమ్మకం కలగలేదు. ఆ అభ్యర్ధనను తోసిపుచ్చి, వీలు కాదని చెప్పింది. చివరకు అశుతోష్ ముఖర్జీ నిబంధనల్ని కొద్దిగా సడలించి సి.వి.రామన్‌ను ఎలిల్ ఛైర్ ఆఫ్ ఫిజిక్స్‌కు ఎన్నుకున్నాడు. అది 1917వ సంవత్సరం. చూస్తూ చూస్తూ పెద్ద ఉద్యోగం, హెూదా, డాబు, వసతులు అన్నీ వదులుకుని, ఒక చిన్న ఉద్యోగానికి రావడం అందరూ చేయగల పని కాదు. ఆయనలోని వైజ్ఞానిక జిజ్ఞాస, నిబద్ధత, ధ్యేయం అన్నీ కలిసి ఆయనను ఆ పనికి ఉసిగొల్పాయి. ఒకవైపు విశ్వవిద్యాలయంలో బోధన, మరోవైపు పరిశోధనల మధ్య ఆయన జీవితం ఆ కాలంలో ఊపిరి సలపకుండా సాగింది. తన జీవిత సహచరి సహాయ సహకారాలతో, రామన్–వైజ్ఞానిక శిఖరాలను అధిరోహించి, ఈ దేశపు జెండాను దిగ్విజయంగా ఎగరేశాడు. జీవితంలో ఏదైనా సాధించాలనుకుంటే, ఎన్నింటినో వదులుకోక తప్పదు–అన్న విషయం రామన్ జీవితం స్పష్టం చేసింది. 'రామన్ ఎఫెక్ట్' వెలుగులోకి వచ్చిన పదేళ్ళలో ప్రపంచంలో సుమారు రెండు వేల పైచిలుకు పరిశోధనా పత్రాలు అదేవిషయాన్ని ధృవపరిచాయి. ఆప్టిక్స్‌కు సి.వి.రామనే ఆద్యుడు. 'సైకాలజీ ఆఫ్ విజన్'ను మొదట అధ్యయనం చేసిందీ ఆయనే. ఇలా వైజ్ఞానిక రంగంలో ఎన్నో శాఖలకు ఆయన బీజం వేశాడు. అందుకే భారత ప్రభుత్వం 'భారత రత్న'తో గౌరవించుకున్న తొలి శాస్త్రవేత్త కూడా ఆయనే అయ్యారు!'రామన్ ఎఫెక్ట్' పేరుతో 1928 ఫిబ్రవరి 28న సి.వి.రామన్ తన పరిశోధనల్ని ప్రతిపాదించారు. ఆ రోజును గుర్తు చేసుకుంటూ–దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి అదే ఫిబ్రవరి 28ని మనం జాతీయ వైజ్ఞానిక దినంగా జరుపుకుంటున్నాం. అయితే సర్ సి.వి.రామన్‌కు నోబెల్ పురస్కార ప్రదానం 1930లో జరిగింది. ఇది మన భారత దేశానికే కాదు, మొత్తం ఆసియా ఖండానికే తొలి నోబెల్ బహుమతి అయ్యింది.

# మాట మార్చుతున్న ట్రంప్!

జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే డోనాల్డ్ ట్రంప్ మాటలు మారుతున్నాయి. అలాంటి వారు మడమ తిప్పటమే తరువాయి. సహజంగానే వ్యాపారి అయిన ఆ పెద్దమనిషి తనదైన శైలిలో అందరితో బేరసారాలాడుతున్నాడు. బిస్కెట్లు వేస్తున్నాడు. ఏది లాభసాటిగా ఉంటే దాన్నే అనుసరిస్తాడు. అధికారాన్ని చేపట్టిన నెల రోజుల తరువాత బుధవారం నాడు మొదటిసారిగా ట్రంప్ మంత్రివర్గ తొలి సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ఖనిజాల మీద ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఉక్రెయిన్ భద్రత గురించి సాధారణం కంటే ఎక్కువగా ఎలాంటి హామీలు ఇవ్వటం లేదని ట్రంప్ చెప్పాడు. అంతే కాదు, శాంతి ఒప్పందం కుదరాలంటే పుతిన్ కొన్ని రాయితీలకు అంగీకరించాల్సి ఉంటుందని కూడా చెప్పాడు. ఒక వైపు స్థంభింపచేసిన నిధులపై ఆంక్షలను ఎత్తివేస్తూ ఆయుధాలు కొనుగోలు చేసేందుకు తైవాన్‌కు అవకాశం కల్పించిన ట్రంప్ దాని రక్షణ గురించి అడగ్గా తాను వ్యాఖ్యానానికి నిరాకరించటమే కాదు. చైనా పెట్టుబడులను అమెరికాకు ఆహ్వానిస్తున్నట్లు చెప్పాడు. ఇది అమెరికా వైఖరికి భిన్నంగా ఉంది.అందించిన మిలిటరీ, ఆర్థిక సాయాన్ని తీర్చే స్థితిలో ఉక్రెయిన్ లేనందున అక్కడ ఉన్న 500 బిలియన్ డాలర్ల విలువగల విలువైన ఖనిజాలు, సహజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. తీరా ఇప్పుడు వాటిని వెలికి తీసేందుకు రెండు దేశాలు కలసి ఒక సంస్థను ఏర్పాటు చేసి తద్వారా వచ్చే రాబడిలో సగాన్ని దాని ద్వారా ఉక్రెయిన్ రక్షణ, పునర్ నిర్మాణానికి ఖర్చు చేయాలని అంగీకరించినట్లు చెబుతున్నారు. అమెరికా ఇచ్చిన సాయానికి అది ఖనిజాలను స్వాధీనం చేసుకుంటే తామిచ్చినదాని సంగతేమిటనే ప్రశ్న నాటోలోని ఐరోపా ధనిక దేశాల నుంచి రావటం అనివార్యం. అందువలన ఉమ్మడి సంస్థ పేరుతో అమెరికా పెత్తనంలోకి వెళ్లేట్లుగా చూస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఒకటి స్పష్టమైంది. గత మూడు సంవత్సరాలుగా ఉక్రెయిన్ ప్రతిఘటనలో రష్యాకు తగిలిన ఎదురుదెబ్బలు,